జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 11 | జూన్ | 2025 | పేజీలు: 23

## నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలి
ఐదు కోట్ల వ్యయంతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2




# విద్యార్థులు స్థిరమైన లక్ష్యసాధన కోసం
# చదవాలి



### విద్యార్థులు ఇష్టంతో చదవాలి
తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలి

"పటాన్చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి, ఏడు సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం"

ఈ సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్థానిక శాసనసభ్యుడు చేతుల మీద తొమ్మిది లక్షల నగదు పంపిణీ

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి, జూన్10 (ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి):** 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ పురస్కారం ..మిగతా 2లో

### రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు
## సద్వినియోగం చేసుకోవాలి
భూ భారతి రైతు సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 10 (ప్రజా జ్యోతి):** ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావు పల్లి ..మిగతా 2లో



### భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు
## పరిష్కారానికి కృషి
జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ జూన్10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్ నగర్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన ..మిగతా 2లో

### భూ సమస్యలపై వచ్చిన
## ప్రతి దరఖాస్తును
# పరిష్కరించాలి
భూ భారతి చట్టంతో భూ సమస్యలు దూరం
భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన ప్రతిదరఖాస్తును పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ ..మిగతా 2లో

## వడ్డేపల్లి అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం



**రాయపోల్ జూన్ 10 ప్రజా జ్యోతి:** అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేపట్టడం జరిగిందని అంగన్వాడి టీచర్ యాదమ్మ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం-3 లో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషక పదార్థాలను వండించి ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ, ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరంజీవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవి, లక్ష్మీ నర్స్,శ్రీశైలం, దావీదు, నవీన్, బాలరాజు, అంగన్వాడి ఆయా లక్ష్మి , పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**

దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహశీల్దార్ ఘన్షిరాం, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలి

### ఐదు కోట్ల వ్యయంతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జూన్10(ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు,నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్థిరమైన లక్ష్యసాధన కోసం చదవాలి





**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమం జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్క్రాంతి వల్లూరు, ఎస్పీ పరతోష్ పంకజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాల కోసం చదవాలన్నారు. ఏడు సంవత్సరాలుగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు 9 లక్షల రూపాయలు పంపిణీ చేయడంతో విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

విద్యార్థుల పరాఅపజయాల్లో తల్లిదండ్రులు తోడుండాలన్నారు. కలెక్టర్ ఇంటర్మీడియట్ లో చదువుకున్న విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు.

తనకు పదవ తరగతిలో 566 మార్కులతో రెండో ర్యాంకు వచ్చిందని, ఇంటర్లో ఎంపీసీ తీసుకున్నానని,ఇంటర్మీడియట్ కోసం హైదరాబాద్ హాస్టల్లో ఉండి ఐఐటీ కోసం ప్రిపేర్ అయ్యానని తన డ్రీమ్ ఐఐటీ అని, పదవ తరగతి అనంతరం ఇంటి నుండి వచ్చి హాస్టల్లో ఉన్నప్పుడు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ మిగతా విద్యార్థులను చూసి స్ఫూర్తి పొందానని తెలిపారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎక్కడెక్కడ నుండో వచ్చి చదువుకుంటున్నారు నేను వారితో పోటీ పడగలనా అని సందేహంగా ఉండేది అని అన్నారు. లక్ష్యం కోసం రెండు సంవత్సరాలు కష్టపడి చదివి 983 ర్యాంకుతో ఐఐటీ ఢిల్లీలో తన సీటు వచ్చిందని తెలిపారు. తను ఐఏఎస్ కోసం చదువుతున్నప్పుడు మొదటి ప్రయత్నంలో ఐఏఎస్ రాలేదని,162 ర్యాంకుతో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ వచ్చిందన్నారు. మొదటి ప్రయత్నం అప్పుడు రాలేకపోవడంతో చాలా నిరాశ పొందానని వారం రోజులు బాధపడ్డాను అని మళ్లీ టైం వేస్ట్ చేయకుండా రెండవసారి ప్రయత్నం చేశానన్నారు. రెండో ప్రయత్నంలో కూడా ఐఏఎస్ రాలేదని 213 ర్యాంక్ తో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ వచ్చిందన్నారు.

అప్పుడు నిరాశ చెందకుండా ఐఏఎస్ పరీక్ష లోఎలాంటి తప్పులు చేస్తున్నానో తెలుసుకొని చాలా కష్టపడి చదివి 65వ ర్యాంకుతో ఐఏఎస్ సాధించాలని విద్యార్థులకు తెలిపారు.

రాష్ట్ర , దేశ స్థాయిలో సేవలు నిమిత్తం రాసే పరీక్షలకు రెండు మూడు సంవత్సరాల టైం పడుతుందని దాన్ని ఓపిగ్గా ఉండి చదివితేనే లక్ష్యం సాధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎప్పుడు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతికూల నిర్ణయాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతున్నప్పుడు చాలా సమస్యలు వస్తాయని వ్యక్తిగత, కుటుంబ సమస్యలను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. తను, విద్యార్థులను అడిగితే, విద్యార్థులు ఎయిర్ ఫోర్స్ లో, లాయర్లుగా, ఐఏఎస్ , ఐపీఎస్, ఇంకా ఉన్నత లక్ష్యాల గురించి చెప్తారన్నారు. విద్యార్థులు ఇంకా స్ఫూర్తి పొందాలన్నారు.

సంగారెడ్డి జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినందుకు సంతోషంగా ఉందని, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 30 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి నెల 70 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని దత్తత తీసుకొని చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈవిద్య సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకు రావాలని ఆ విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. మొదటి బహుమతి 3000, ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు, దాదాపు 450 మంది విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో

# రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు, మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికకు వచ్చి సద్వినియోగం చేసుకొని పంటల సాగు పై అవగాహన పొందాలని సూచించారు. రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అందువల్ల రైతులు దొడ్డు రకం వడ్లు కాకుండా సన్న రకం వడ్లు మాత్రమే పండించాలని సూచించారు. కంచిరావు పల్లి గ్రామంలోని మహేశ్వర ట్రేడర్స్ విత్తనాల షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ట్రేడర్ లైసెన్స్ కాపీ, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. స్టాక్ లో ఉన్న విత్తనాలను పరిశీలించి రైతులకు ఎంత ధరకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. ఎరువుల నిల్వలను సైతం పరిశీలించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవని సీడ్స్ వరి విత్తనాలు 30 కిలోల బ్యాగు ఉంటుందని, బ్యాగు కు రూ. 1200 చొప్పున అంటే కిలో రూ. 40 చొప్పున అమ్ముతున్నట్లు ట్రేడర్ వివరించారు. అనంతరం షాకాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎప్పుడూ నిర్వహించనున్నారో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వడం, గ్రామంలో టామ్ టామ్ చేయించడం జరుగుతుందని అందువల్ల భూ సమస్యలు ఉన్న రైతులు వేరే ప్రాంతాల్లో ఉన్నా బంధువులు వారికి ఫోన్ చేసి పిలిపించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత నమూనా దరఖాస్తులోనే ఇవ్వాలని, రైతులకు కాకుంటే ఫారం నింపేందుకు రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అవసరమైన వాటికి సదస్సులోనే అందరిముందు పంచనామ చేసి నోటీసులు జారి చేశాక నెల రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డిఓ సుబ్రమణ్యం, డి. టి నందకిశోర్, ఆర్.ఐ. రాఘవేంద్ర , మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**



అధికారులను ఆదేశించారు.మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండలం రాకొండ గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి సదస్సులలో ప్రజల నుండి సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని,భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తిచేసి విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చెయ్యాలని,భూ భారతి సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపినారు.భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి భూసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించి సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి,పలు వివరాలపై ఆరా తీశారు.భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని,ప్రజలు సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

# వసతి గృహాల్లోని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సుధీర్**



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 10(ప్రజా జ్యోతి): వసతి గృహాల్లోని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతనంగా ఎంపికైన ఎనిమిది మంది వసతి గృహ సంక్షేమ అధికారుల కు తన చాంబర్ నందు శిక్షణలో భాగంగా వసతి గృహ నిర్వాహణపై పలు విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల యొక్క ఆరోగ్యం పట్ల విధి నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదేవిధంగా ఉన్నతాధికారుల నుండి వచ్చే ఎలాంటి సూచనలైనను ఆదేశాలను అనుసరిస్తూ వసతి గృహ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా భోజన సౌకర్యం అందించాలని ఆయన తెలిపారు. మెనూ, ఆహార పదార్థాలు నిలువలు తదితర విషయాలను ఎప్పటి కప్పుడు రికార్డులల్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. వసతి గృహాలకు విద్యాశాఖతో అనుసరించాల్సిన విషయాల పట్ల పలు సూచనలను డీఈఓ ద్వారా తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని సంప్రదిస్తూ ఉండాలని ఆయన తెలిపారు. ఆర్థిక నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణపై ట్రెజరీ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకొని విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. వసతి గృహాల పరిపాలనపై సంక్షేమ అధికారుల సూచనలను తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, డిఇఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ వెంకటరవణ, డిటిఓ జర్సన్ కుమార్, శుక్రవారం రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖకు ఇద్దరు, సాంఘిక సంక్షేమ శాఖకు ముగ్గురు, బీసీ సంక్షేమ శాఖకు ముగ్గురు కేటాయించబడిన వసతి గృహ అధికారులు శిక్షణలో పాల్గొన్నారు.

# ఏ ఒక్క రైతు కూడా భూ సమస్యతో ఉండొద్దు

**రెవెన్యూ సదస్సులోనే భూ సమస్యలు పరిష్కరిస్తాం**

**తాండూర్ తహశీల్దార్ తారా సింగ్**




తాండూర్ జూన్ 10 ప్రజా జ్యోతి : ఏ ఒక్క రైతు కూడా భూ సమస్యతో ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ ప్రత్యేకంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తాండూరు తాహశీల్దార్ తారా సింగ్ రైతులకు సూచించారు. తాండూరు మండలం చింతామణి పట్టణంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు వివిధ సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని చెప్పారు. అందులో ముఖ్యంగా ఇదివరకు పట్టాభూమిగా ఉన్న భూమిని లావుని (ప్రభుత్వ భూమిగా) పట్టగా మార్చారని రైతు విన్నవించడం జరిగిందని చెప్పారు. ఆ సమస్యపై రైతు వద్ద ఉన్న దరఖాస్తు ఆధారంగా అట్టి సమస్యను పరిష్కరించేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా రెవెన్యూ సదస్సులలో రైతులు నుండి మంచి సహకారం అందుతుందని చెప్పారు. రైతులు ఇచ్చిన భూ సమస్యపై పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివాని రెడ్డి, రెవెన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.

# దివ్యాంగులు సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ అధికారి జయసుధ**



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 10(ప్రజా జ్యోతి): అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.జయసుధ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి పరికరాలు, లర్నింగ్ మెటీరియల్, ఎంఆర్సీ చప్పల్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శారీరక దివ్యాంగులు, అంధులకు, బధిరులకు, మానసిక దివ్యాంగు లకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్, వీల్ చైర్, ల్యాప్టాప్, ట్యాబ్స్, 4జీ స్మార్ట్ఫోన్స్, ట్రైసైకిల్స్, క్యాలిపేర్స్, ఆర్టిఫిషల్ లింబ్స్, క్రచెస్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్, బ్రెయిలీ బుక్స్, బ్రెయిలీ కిట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్, ఎంఆర్సీ చప్పల్స్ ఉచితంగా పంపిణీ చేసేందుకు నిర్ణయించిందన్నారు. వెబ్ సైటు లో అన్ని ధ్రువపత్రాలతో ఆన్లైన్ ద్వారా జూన్ 18 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి నియమ నిబంధనల మేరకు అర్హత గల దివ్యాంగులను ఎంపిక చేస్తారన్నారు. అర్హతలు, నిబంధనల వెబ్సైట్ను సందర్శించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ శాఖాధికారి కార్యాలయం 81794 32874 నెంబర్ ను సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకున్న భక్తులు

**కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ తల్లి**

**భారీగా తరలివచ్చిన కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల భక్తులు**



తాండూర్ జూన్ 10 ప్రజా జ్యోతి: నెల రోజులపాటు కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. ప్రత్యేకంగా కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు మంగళవారం రోజు అత్యధికంగా భక్తులు వచ్చి వారి మొక్కులు సమర్పించుకోవడం జరుగుతుంది. నెలరోజుల పాటు కొనసాగిన జాతర ఉత్సవాలు ఆఖరి మంగళవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. గత నెల 11న ప్రారంభమైన జాతర ఉత్సవాలు నెల రోజుల పాటు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరగడంతో పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల వద్ద కల్లు సీసా,కోడి, మేకలు, కొబ్బరికాయలు, బోనాలతో నైవేద్యాలు సమర్పించడం కనిపించింది. జాతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, దేవదాస్ శాఖ అధికారి శేఖర్ గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# తాండూర్ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**పనిచేసిన కార్యకర్తలకే గుర్తింపు ఉంటుంది**

**గ్రామ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మనోహర్**



తాండూర్ జూన్ 10 ప్రజా జ్యోతి: ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కొత్లాపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కలిసేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోతి గోపాల్, పలువురు గ్రామస్తులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోతి గోపాల్, కొత్లాపూర్ గ్రామస్తులు గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో మాట్లాడిన అనంతరం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గ్రామస్తులు అవుసుల రాజయ్య, వసంత్ నాయక్, బస్వరాజ్ గౌడ్, మైపాషా, పెద్దింటి శాంతప్ప, నర్సింలు, మ్యాకల పాపయ్య, చెవిటి పాండు, పెద్దింటి మొగులప్ప, వెంకయ్య గౌడ్ గ్రామ పెద్దలు,పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## జూన్ 29 30 తేదీలలో వరంగల్లో జరిగే రాష్ట్ర మహాసభలను

# విజయవంతం చేయండి

**జూన్ 10 గద్వాల(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతుంది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది. సంభాషించింది పగిలిపోయింది మొదటి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పులు మరణించారు ఆ తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారు. 90 వేల దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండాపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలపై ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వారి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంటరీ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటు ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను కావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది. ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్ 1997 మార్చి. సూర్యాపేట డిక్లరేషన్ 1997. వరంగల్ డిక్లరేషన్ 1997 డిసెంబర్లో తెలంగాణ సమాజంలో కదలికను తీసుకొచ్చారు మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు. ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010



అక్టోబర్ 9 న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని లక్ష్యంతో తన కార్యాచరణ రూపొందించుకుంది. గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజా సమితి హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించింది. కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజి లేకుండా సంస్థ పోరాడింది .ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీ పీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది. తిరిగి సంస్థ తన బలాన్ని కూడా కొట్టుకొని ప్రజల్లో పనిచేస్తుంది ఈ క్రమంలో మహాసభలు జరుపుకోవాలని పునురకుంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బ్రాహ్మణయ్య పార్శించే విధానాలను అమలు చేస్తుంది హక్కులు అడుగుతున్న ప్రజల మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తుంది కార్పొరేటర్ రంగం ప్రయోజనాల కోసం మధ్యభాగంలో ఆదివాసి ప్రజలను ప్రకటించింది ఎన్కౌంటర్లు చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ నెరవేరుస్తుంది ప్రజల మీద భూములను ఆక్రమించి నిరాశ్రయులను చేస్తుంది పర్యావరణాన్ని దెబ్బతీసే విధానాలను పొందిస్తుంది ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక హక్కులు అడుగుతున్నా రైతులను ఉద్యోగులను నిరుద్యోగులను జైలపలు చేస్తు బెదిరింపులకు గురిచేస్తుంది మరియు అందరం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది గనుక 29 లో జరిగే మహాసభలను విజంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్, అంబన్న, కో కన్వీనర్ శంకర ప్రభాకర్, సిఎల్సి సుభాన్, ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య ,హరీష్ ,సుధాకర్ జయమ్మ, ప్రవీణ్, హలీం భాష ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల సన్న రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

### జూన్ 30 వరకు రేషన్ బియ్యం పొందవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 10(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు జూన్ 30వ తేదీ వరకు రేషన్ షాపులలో సన్న బియ్యం పొందవచ్చునని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం జూన్ మాసంలో మూడు నెలలకు (జూన్, జూలై, ఆగస్టు) సంబంధించిన సన్న రేషన్ బియ్యం సరఫరా చేయుటకు ప్రభుత్వము ఆదేశించటం జరిగిందన్నారు. కావున రేషన్ కార్డుదారులకు జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఇవ్వబడును, ఇట్టి బియ్యము జూన్ 1వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు ఇవ్వబడునని పత్రికా ముఖముగా తెలిపారు. ఇప్పటికే సంబంధిత రేషన్ షాప్ లకు సన్నబియ్యమును పంపడం జరిగిందని కార్డుదారులందరూ జూన్ 30వ తేదీ వరకు రేషన్ బియ్యం సంబంధిత రేషన్ షాపులో పొందవచ్చునని తెలియజేశారు. ఇట్టి అవకాశమును ప్రతి కార్డుదారులు గమనించి రేషన్ బియ్యం పొందగలరని తెలియజేశారు.

## బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

### పోక్సో చట్టం కింద కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



**తాండూర్ జూన్ 10 ప్రజా జ్యోతి:** ఓ మైనర్ బాలికపై ఆసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కరన్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ మైనర్ బాలికను మాయమాటలతో నమ్మించిన ప్రకాష్ 22 సంవత్సరాల వ్యక్తి ఆటోలో ఎక్కించుకొని తాండూరు మండలం చిట్టి ఘనపూర్ సమీపంలోకి వచ్చిన అనంతరం బలికపై అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై సీరియస్గా తీసుకున్న కరన్ కోట్ పోలీసులు పోక్సో కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమోట్ కు తరలించినట్లు చెప్పారు.

## ఘనంగా యువ నాయకుల జన్మదిన వేడుకలు



**ధారూర్ జూన్ 10(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన యువ నాయకులు బేగరీరవీందర్,దామగల ప్రవీణ్ కుమార్,జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు,వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు యువకులు పూలమాలలతో శాలువలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

### గౌడ సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 10:** శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి ఆలయ పదవ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో చూపరులను కనువిందు చేసింది. మహిళలు బోనమెత్తుకుని అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాల్లో చిన్నాపెద్దలు సంతోషంగా గడిపారు. నృత్యాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు.వేడుకల్లో రెండవ రోజైన మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద భక్తులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కోదండ కృష్ణ గౌడ్, నాలాచెరువు నర్సింహా గౌడ్, అంగడిపేట సుధాకర్ గౌడ్, శాఖాహారం వెంకటేష్ గౌడ్, శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, అంగడిపేట బిక్షపతి గౌడ్, అంగడిపేట రమేష్ గౌడ్ నాలాచెరువు వెంకటేష్ గౌడ్, జెగ్గముత్తా గౌడ్, జెగ్గ అశోక్ గౌడ్, నాలాచెరువు వెంకగౌడ్, కోదండ మహేష్ గౌడ్, నాలాచెరువు శివ్వగౌడ్, నాలాచెరువు శేఖగౌడ్,నాలాచెరువు కిష్టా గౌడ్, నాలా చెరువు శ్రీనివాస్ గౌడ్, నాలా చెరువు దుర్గ గౌడ్జెగ్గ శంకర్ గౌడ్,హనుమద్రి శ్రీనివాస్ గౌడ్, హనుమద్రి లింగం గౌడ్,పొన్నం శేఖర్ గౌడ్, పొన్నం రవీందర్ గౌడ్, నాలా చెరువు దేవేందర్ గౌడ్, కోదాడ శేఖర్ గౌడ్, పొన్నం ప్రసాద్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గాలి వాన భీభత్సవం....

### నేలకు ఒరిగిన 39 విద్యుత్ స్తంభాలు...

### యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించిన విద్యుత్ ఎస్ఈ, డీఈ

**నారాయణఖేడ్ ప్రజా జ్యోతి జూన్ 10:** నారాయణఖేడ్ ప్రాంతంలో గాలివాన బీభత్సవం సృష్టించింది. సోమవారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో, నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ స్తంభాలు, 25 ఎలీ స్తంభాలు నేలకు ఒరగడమే కాకుండా, విద్యుత్ తీగలు తెగి పడడంతో, విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. దీంతో విషయం తెలుసుకున్న ఎస్ఈఐ శ్రీనాథ్, డీఈ శ్రీనివాస్ లు హుటాహుటిన నారాయణఖేడ్కు చేరుకొని యుద్ద ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలకు మరమ్మత్తులు చేయించడమే కాకుండా విద్యుత్ సరఫరాను అర్ధరాత్రి 2 గంటల నుండి పునరుద్ధరింప చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనాద్, డీఈ శ్రీనివాస్లు మాట్లాడుతూ భారీగా గాలులు వీచడంతో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగి ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి తమ సిబ్బంది సహకారంతో ఆర్ధరాత్రి మరమ్మత్తు పనులు చేయించామన్నారు. ప్రజలు వర్షం కురుస్తున్న సమయంలో గాలి వీస్తున్న సమయంలో విద్యుత్ స్త ంబాలకు సమీపంలో విద్యుత్ తీగలకు కింద ఉండరాదని వారు సూచనలు చేశారు. వారి వెంట స్థానిక ఏడీఈ నాగిరెడ్డి, ఏఈ నారాయణ, సబ్ ఇంజనీర్ సురేశ్రవు, సిబ్బంది ఉన్నారు.

# పశు కళేబరాలతో నూనెలు తయారు చేసే ఫ్యాక్టరీని తొలగించండి

**కంపు భరించలేకపోతున్నాం దోర్నాల గ్రామస్తులు**

**కళేబరాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు**

**ఫీడ్ ఫ్యాక్టరీని తొలగించాలని డిమాండ్**

**గత రెండు రోజులుగా గ్రామంలోనే వాహనాలు**

**ఆర్డీఓ వాసు చంద్ర వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం**




వికారాబాద్ ప్రతినిధి,జూన్ 10(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా దారూర్ మండల పరిధిలోని దోర్నాల గ్రామ శివారులో నిర్వహిస్తున్న పశు కళేబరాలతో నూనెలు తయారు చేసే ఫీడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని,ఫ్యాక్టరీ ని తొలగించాలని దోర్నాల్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా మరియా ఫీడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేక వికారాబాద్ జిల్లా ధారూర్ దోర్నాల్ గ్రామస్తులు మరియా ఫీడ్ కు తరలించే పశు కాళేబరాల వాహనాలను సోమవారం సాయంత్రం అడ్డుకున్నారు. ఆ ఫ్యాక్టరీలో పశు కళేబరాల (బొక్కలు) నుంచి నూనెలు తయారు అవుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతుంటే కొందరు ఆ ఫ్యాక్టరీకి వత్తాసు పలికారని వారి ఇంటి దగ్గరలో కళేబరాల వాహనాలను ప్రజలు నిలిపారు. రెండు రోజులుగా వాహనాలు గ్రామంలో నిలిపివేసి ప్రజలందరూ ధర్నాకు దిగడంతో గ్రామం అంత కంపుతో నిండిపోయింది. మంగళవారం ఉదయం వాహనాలను గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద రోడ్డు పై పెట్టి ప్రజలు నిరసనకు దిగారు. ఈ ఫ్యాక్టరీ పెట్టినప్పటి నుంచి గ్రామంలోని ప్రజలందరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, పశువులు,కోళ్లు చనిపోవడం జరుగుతుందని ప్రజలు మండిపడుతున్నారు.నిత్యం కంపు కొడుతుంటే తాము ఎలా బ్రతకాలని, అధికారులు కూడా కంపు భరించాల్సిందే అని ప్రజలు మంకుపట్టు పట్టుకొని కూర్చున్నారు.అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన తమ సమస్య పరిష్కరించలేక పోతున్నారని అధికారులపై మండిపడ్డారు. ప్రజలను నిరసన చేయకుండా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ప్రజలు మాత్రం తమ ఫ్యాక్టరీ తొలగిస్తేనే నిరసన విరమించుకుంటామని అన్నారు. వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర సంఘటన స్థలాన్ని వచ్చి ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది. ఫ్యాక్టరీ తొలగించి ఆ కంపు నుంచి విముక్తి చేయాలని ప్రజలు డిమాండ్

## మెదక్ పట్టణ సిఐగా భాద్యతలు చేపట్టిన మహేష్



మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10: మెదక్ పట్టణ సీఐ నాగరాజు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ కాగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ పట్టణం సీఐ నాగరాజును ఐజి కార్యాలయం కు అటాచ్ చేశారు. ఏడాది క్రితమే బాధ్యతలు చేపట్టిన నాగరాజు పట్టణంలో పలు చర్యలు చేపట్టారు. ఇసుక, మట్టి వ్యాపారం పై ఉక్కుపాదం మోపారు. నిజాయితీని నమ్ముకుని విధులు నిర్వహించిన సీఐ బదిలీ కావడం పై సర్వత్రా చర్చ సాగుతోంది. కనీసం రెండేళ్లు పూర్తి కాకుండానే బదిలీ కావడం వెనుక మాఫియా సిండికేట్ హస్తం ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. సీఐ విధులు నిర్వహించిన నాగరాజుకు పట్టణం పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

**నారాయణఖేడ్ ఎస్సై విద్యా చరణ్ రెడ్డి**



నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి) జూన్ 10: పేకాట లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా రూ. 8,100 నగదు మరియు 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా వారి మీద తగిన చర్యలు తప్పవని, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

## అరుణాచలా గిరి ప్రదక్షణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**డిపో మేనేజర్ మల్లేషయ్య**



నారాయణఖేడ్ ప్రజాజ్యోతి జూన్10: నారాయణఖేడ్ నుండి అరుణాచలానికి ప్రత్యేక బస్సులను నడప బడును అని డిపో మేనేజర్ మల్లేషయ్య మంగళవారం తెలిపారు. నియోజకవర్గం లో పరిధిలో భక్తులకు ఈ నెల 15 తారీకు ఆదివారం రోజునఅరుణాచలానికి బస్సు బయలుదేరుతు 16వ తారీకు. మధ్యాహ్నం కాణిపాకం. మరియు గోల్డెన్ టెంపుల్. దర్శనం, అదే రోజు రాత్రికి. బస్సు బయల్దేరి17 తెల్లవారి వరకు అరుణాచలం చేరుతుందని తెలిపారు. అంత అరుణాచలం గిరి ప్రదక్షిణ అనంతరం 18 తారీకు. జోగులాంబ తల్లి అమ్మవారి శక్తి పీఠం దర్శించుకొని అదేరోజు రాత్రి వరకు నారాయణఖేడ్ చేరుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ నాలుగు యాత్రలు పుణ్యక్షేత్రాలు దర్శించు కోడానికి చార్జీలు కేవలం 4500 మాత్రమే టికెట్ బుక్ చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ 3 9959223170.. 9441071134.. 9676667703... 9063417294... బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్10: నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.




## ఉత్తమ కవితకు ఎంపికైన గణేష్..



దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి: వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీలలో గార్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గణేష్ ఉత్తమ కవితకు ఎంపికైనందుకు మంగళవారం రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండల వ్యవస్థాపకులు మధుకర్ చేతుల మీదుగా అవార్డు అందుకొని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్ పర్సన్ల్ కార్యదర్శి ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయురాలు పులి జమున, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 10 వెల్దుర్తి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పదవ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సువాసినీ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలను పెద్దఎత్తున నిర్వహిస్తూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు పిల్లా పాపాలు చల్లగా ఉండాలని తాను కోరుకుంటున్నానన్నారు. పండుగలన్నిటికీ తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్న ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంగడిపేట సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, తలారి మల్లేష్, జెగ్గ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక అన్నదాత ఆత్మహత్య..




వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 10 వెల్దుర్తి మండలం ఎలకపల్లి గ్రామంలో మంగళవారం అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన మంద స్వామి (40) గత కొంతకాలం నుండి అతని సొంత పొలం మరియు కౌలుకు తీసుకున్న పొలంలో దిగుబడి సరిగ్గా రాకపోవడంతో, అప్పులు ఎక్కువై ఎలా తీర్చాలో తెలియక బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది, మంగళవారం తన సొంత పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని, అతని భార్య స్వప్న ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టు అక్రమ అరెస్ట్ హేయమైన చర్య

### ఆర్డీవో కు వినతి పత్రం అందజేత



కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 10 సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కోమినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టు హేయమైన చర్యా అని కౌడిపల్లి సీనియర్ పాత్రికేయులు పెంటయ్య అన్నారు మంగళవారం సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ కౌడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేసిన జర్నలిస్టులు.

అనంతరం ధర్మసాగర్ భూభారతి రెవెన్యూ సదస్సులో నర్సాపూర్ ఆర్డీఓకు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దుర్గయ్య, రాయగిరి ,మల్లేష్, రవి గౌడ్, శేఖర్ గౌడ్ ,సుభాష్ గౌడ్, కుమార్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం
# ప్రతి ఒక్కరూ పాటుపడాలి



కొడంగల్ జూన్ 10 ప్రజా జ్యోతి న్యూస్ : ప్లాస్టిక్ రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి తెలిపారు. మంగళవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, తడి, పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సిడిఎంఏ టి.కే. శ్రీదేవి కడ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించలేక పోతున్నామన్నారు. మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్ హౌస్ లను ఏర్పాటుచేసి ప్లాస్టిక్ సంబంధించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని కాపాడడానికి ప్రజల భాగస్వాముతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని ఆమె తెలిపారు.

మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. దోమల బెడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాల నిర్వహించాలని ఆమె సూచించారు. కొడంగల్ ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.





నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంజూరైన పనులను ఇలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ముందుగా మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి లో ఏర్పాటు చేస్తున్న పార్కులో అధికారులతో కలిసి పురపాలక పరిపాలన కమిషన్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి మొక్కలు నాటారు. తదనంతరం పట్టణ కేంద్రంలోని జి.ఎన్. లహోటి కాలనీలోని పార్క్, పట్టణ ప్రకృతి వనంను అదేవిధంగా అమృత్ 2.0 నీటి సరఫరా పథకం కింద నిర్మాణం చేస్తున్న ట్యాంకు పనులను



పరిశీలించారు.

సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంఏయుడి జాయింట్ డైరెక్టర్ పల్గున్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

### లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

### లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా న్యాయమూర్తి డి.రామాకాంత్

నాగర్ కర్నూల్, జూన్ 10ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జూన్14 న, నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీ డి.రమాకాంత్ హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ జూన్ 14, 2025 న, నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను క్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి,రాజీమార్గమే



రాజమార్గమని అన్నారు.ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,ట్రాఫిక్ చలానా కేసులు,ఎక్సైజ్ కేసులు,అన్ని రకాల సివిల్ కేసులు మరియు కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు,చిట్ ఫండ్,టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు,ప్రీ లిటిగేషన్ కేసులు,పెండింగ్ లో ఉన్న కేసులను కూడా పరిష్కరించుకోవచ్చు అన్నారు.డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవచ్చని నాగర్కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టుల ప్రాంగణాలలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని,లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాల వారు సంతోషంగా ఉంటారని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కేజీబీవీల అభివృద్ధికి ముందడుగు

### కేజీబీవి ల్లో కొత్త మెనూ

### మాసంతో పాటు గుడ్లు

### జిసిడిఓ శోభారాణి

నాగర్ కర్నూల్,జూన్ 10 (ప్రజా జ్యోతి) కస్తూర్బా బాలికల విద్యాలయాలలో కొత్త మెనూ అందుబాటులోకి వస్తుందని ఇక పై మాంసంతో పాటు గుడ్లు అందిస్తున్నట్లు జిసిడిఓ శోభారాణి తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాల యంలో వంటకాలను మరింత రుచికరంగా,పరిశు భ్రంగా తయారు చేయడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని మంగళవారం జీసీడీవో శోభారాణి పరిశీలించారు.జిల్లాలోని 20 కేజీబీవీలో వంట చేసే 94 మంది మహిళలకు 12 రకాల వంటలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహి ంచి,రుచికరమైన వంటల తయారీపై ప్రావీణ్యాన్ని అందజేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినుల శారీరక,మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు తిరిగి ప్రారంభమవుతున్న తరుణంలో విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఫుడ్ మెనూను మారుస్తూ నిర్ణయం తీసుకుందని ఆమె చెప్పారు.కేజీబీవీల్లో ఈ నెల 12వ తేదీ నుంచి కొత్త ఫుడ్ మెనూ అమలులోకి రానుందని,కేజీబీవీ బాలికలు ఈ విద్యా సంవత్సరంలో సరికొత్త వంటకాలను రుచిచూస్తారని తెలిపారు.గురుకుల విద్యాలయాల తరహాలో కేజీబీవీల్లోనూ మెనూ ఉండాలని ప్రభుత్వం సంకల్పించడంతో జిల్లాలోని 20 కేజీబీవీల్లో చర్యలు తీసుకున్నామని,కొత్త

ఆహార పట్టికలో కీలక మార్పులతో దాని ప్రకారం నెలకు రెండుసార్లు మాంసాహారం వడ్డిస్తారని, వారంలో ఐదుసార్లు గుడ్లు,ప్రతిరోజు ఆహారంలో నెయ్యి చేరుస్తారని,ఈ మార్పులు బాలికల ఆరోగ్యానికి,పోషక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని తెలిపారు.కొత్త వంటకాల తయారీపై వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందించడం







జరిగిందన్నారు.ఒక్కో విద్యార్థినికి గతంలో నెలకు రూ.1225 ఉన్న మెస్ ఛార్జీలను ప్రభుత్వం తాజాగా రూ.1740కి పెంచిందని

దీనివల్ల ఒక్కో విద్యార్థినికి అదనంగా రూ.515 ఖర్చు చేయనున్నారని,ఈ పెంపు నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతుందని ఆమె తెలిపారు.

**-కొత్త మెనూ**

ఉదయం: జీరా రైస్,టమాట కిచిడి, సాంబారు, రాగి జావ,ఉప్మా,పూరి,పులిహోర,బోండా,వడ, చపాతి,బూస్టు,అరటి పండు మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం,రసం,పెరుగు,చికెన్, ఉడకబెట్టిన గుడ్డు,నెయ్యి.సాయంత్రం శనగలు, బెల్లం-పల్లీలు,అల్లం ఛాయ్,మిల్లెట్ బిస్కెట్లు, పకోడి,ఎగ్ బజ్జీ రాత్రి: వివిధ రకాల కూరలతో అన్నం,మజ్జిగ,సాంబారు.ఈ మార్పుతో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో కేవలం విద్యలోనే కాకుండా ఇతర కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనేలా చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం బాలికలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల ప్రత్యేక అధికారులు,వంట చేసే మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి

### ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### డిఇఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్,, జూన్ 10 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను నిర్వహించాలని జిల్లా విధ్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రమేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు,వర్క్ బుక్కులు మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని రమేష్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య,విలువలను అందుతాయని.తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల పటిష్ట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను





ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలనే ఉద్దేశంతోనే పాఠశాలలను బలోపేతం చేసే దశగా ఏర్పాట్లను చేస్తున్నట్లు డీఈవో తెలిపారు.ఇంటింటి ప్రచార బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల వసతుల కరపత్రాన్ని పంపిణీ చేశారు.

అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు పరిశుభ్రతపై ఇస్తున్న శిక్షణ తరగతులలో పాల్గొని పాఠశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూత్రశాలలు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.డీఈఓ వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 10 వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.


10వ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్, కల్లూరి హరికృష్ణ, శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి రమేష్ గౌడ్, వంచ భూపాల్ రెడ్డి ప్రతాపరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తోట నర్సింలు, పాల్వంచ శేఖర్, రమేష్ చందర్, తదితరులు పాల్గొన్నారు

## మల్దకల్ ఉన్నత పాఠశాలలో హరిత యోగ



మల్దకల్ జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆయుష్ నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో హరిత యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ మల్దకల్ హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయమ్మ , మండల విద్యాశాఖాధికారి జి.సురేష్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్,బలరాం,జాకీర్ హుస్సేన్,యోగ ఇన్స్ట్రక్టర్ కృష్ణ,పంచాయతీ సెక్రటరీ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## దూప దీప నైవేధ్యాలకు నోచుకొని శ్రీ దేవల్ బాలాజీ దేవాలయం.




గుండుమాల్ 11జూన్ 2025 ప్రతినిధి ( ప్రజా జ్యోతి). గుండుమాల్ శివారు లో వెలసిన శ్రీ దేవల్ బాలాజీ దేవాలయం యొక్క దూప దీప నైవేదలకు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. కేవలం భక్తుల విరాళలతో ఆలయ మైంటెనెన్సు జరుగుతుంది అని ఆలయ అర్చకులు అయ్యావారి శ్రావణ చంద్ర ఒక ప్రకటన లో తెలిపారు.

# పెంచిన బస్ పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

### డివైఎఫ్ఐ



**నాగర్ కర్నూల్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ పాస్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధసైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సాధారణ ప్రజలు విద్యార్థులు ప్రయాణించే వారిపై బస్ చార్జీల బారాని మోపడం సరైంది కాదని వారు విమర్శించారు విద్యార్థులకు జనరల్ నెల పాసులు గతంలో 400 ఉంటే దాన్ని 600 రూపాయలకు పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి వారు గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం అంటూనే బస్సులో ప్రయాణించే చిన్నచిన్న పనులు చేసుకునే నిరుద్యోగులు విద్యార్థులపై చార్జీల భారాన్ని మోపడం తగదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు నిత్యావసరాల ధరలతో సాధారణ ప్రజలు సతమవుతమవుతుంటే పేద కుటుంబాల పైన రాష్ట్ర ప్రభుత్వం ఈ అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరు ఆలోచన చేసి చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు

# లట్టుపల్లిలో భూ భారతి రెవెన్యూ సదస్సు

### 41 ఫిర్యాదుల స్వీకరణ

### తహసిల్దార్ మునరుద్దీన్




**నాగర్ కర్నూల్, జూన్ 10 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామం లోని రైతువేదికలో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో తహసిల్దార్ మునురుద్దీన్ రైతుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే గ్రామంలోని రైతువేదిక దగ్గర బుధవారం నాడు కూడా అందుబాటులో ఉంటామని,ఈ ప్రాంత రైతులు భూ సంబంధిత ఫిర్యాదులు స్వయంగా వచ్చి అందజేయాలని, దరఖాస్తుతో పాటు సంబంధిత భూమి నకలు ధ్రువపత్రాలు జతపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు గోవిందు నాయక్,మాజీ ఎంపిటిసిలు శివలీల,చంద్ర గౌడ్,శ్రీశైలం,చందు లాల్ ,వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### ఎవరైనా డబ్బులు అడుగుతే నా దృష్టికి తీసుకురండి

### ఎమ్మెల్యేకూచుకుల్ల రాజేష్ రెడ్డి

### లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీల అందజేత



**నాగర్ కర్నూల్ జూన్ 10( ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదల అందరికీ ఇంద్రమ్మ ఇళ్లలో అవకాశం కల్పిస్తామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల మంజూరా పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారీగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో ప్రభుత్వం నిధులు అందిస్తున్న నిర్మాణ పనులను వెంటనే పనులను చేసుకోవాలని అన్నారు. నిర్మాణ దశలను బట్టి దశాలవారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో సంతోషాన్ని తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎవరైనా డబ్బులు అడుగుతే నా దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. మీరు ఖర్చు పెట్టే డబ్బులు అధికారులు మీ బ్యాంకు అకౌంట్ లోనే ఐదు లక్షలు జమ చేస్తారనీ వివరించారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవ్వరికి కూడా ఇండ్లు కేటాయించలేదని విమర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కు చెందిన పలువురు కాంగ్రెస్ పథకాలను ఆకర్షితులై పలువురు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సాగాది మల్లయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు, పలు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్, చిలుక వివేక్ రెడ్డి, చిలుక సురేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అబ్దుల్ రావుఫ్, మహమ్మద్ ఉస్మాన్, షేక్ ముబారక్, దానం బాలరాజు, భాస్కర్ గౌడ్, చిలుకా భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎనుముల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికులను గుర్తించి పునరావాసం కల్పించాలి



**మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఈ నెల 11,12 తేదీలలో బాలకార్మికులను గుర్తించి పునరావాసం కల్పించేందుకు కార్మిక శాఖ, పోలీస్ సంబంధిత శాఖలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో బాల కార్మికులు, కౌమార దశ బాల కార్మికులపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పోలీస్,కార్మిక శాఖ,బాలల సంరక్షణా అధికారి, ఎన్. జి. ఓ లు ఇతర శాఖలతో టీమ్ లు ఏర్పాటు చేసి బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీలు చేపట్టాలని అన్నారు. ఇందుకు 3 టీమ్ లు ఏర్పాటు చేసి మూడు టీమ్ లు జిల్లాలో 14 సంవత్సరాల లోపు బాల కార్మికులు,14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు ఉన్న కౌమార దశ బాలలు హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు.ఫ్యాక్టరీలు, పారిశ్రామిక యూనిట్ లు, ఇటుక బట్టీలు, కోళ్ళ ఫారం లు, హెూటళ్ళలో వలస కుటుంబాల కు చెందిన బాల కార్మికులు పని చేస్తారని, సంబంధిత యాజమాన్య వ్యక్తులపై బాల, కౌమార బాల కార్మికుల చట్టం 2016 ననుసరించి వివిధ సెక్షన్ ల ద్వారా చట్ట పరంగా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష,జరిమానా విధించ వచ్చని తెలిపారు. బాల కార్మికులను రక్షించి స్టేట్ హెూం లో అప్పగించి వారికి కౌన్సిలింగ్ విద్య, వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు. వలస కుటుంబాలు పని చేస్తున్న ప్రదేశాలలో వారి పిల్లలకు అంగన్ వాడి ల ద్వారా పోషకాహారం అందించాలని అన్నారు.

1098 చైల్డ్ లైన్ కు కూడా సమాచారం అందించిన అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్, డి.సి.ఆర్.బి.డి.ఎస్.పి రమణ రెడ్డి, డి.ఆర్.డి. ఓ నర్సింహులు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్, డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు ఎన్.జి. ఓ.లు పాల్గొన్నారు

# రాజీ మార్గమే... రాజ మార్గం

### :జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

### జూన్ 14వ తేదీ వరకు జరుగుతున్న "జాతీయ లోక్ అదాలత్"ను సద్వినియోగం చేసుకోండి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్10:** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## మహిళా పోలీసు సిబ్బందితో రోల్ రెస్పాన్సిబిలిటీస్
# సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి.

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 10: జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం జడ్చర్లలోని ఇటీవల నియమితులైన మహిళా పోలీసు అధికారులు వారి సిబ్బందితో జిల్లా ఎస్పీ డి. జానకి.సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఒక్క మహిళా పోలీస్ సిబ్బందితో వ్యక్తిగతంగా మంగళవారం నాడు మాట్లాడి వారి బాధ్యతలు విధులు ప్రవర్తనా నియమాలపై అవగాహన కల్పించారు. శిక్షణా దశ నుండే ఉత్తమ సేవా ధ్యేయంతో ముందుకు సాగాలని ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు వ్యవస్థ యొక్క ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సిబ్బంది సమర్థంగా పని చేస్తే వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుంది. మీ కర్తవ్యాన్ని అంకితభావంతో





నిబద్ధతతో నిర్వర్తించాలి.మహిళా బాధితుల సమస్యల పట్ల సమగ్ర దృష్టితో దయాగుణంతో స్పందించాలి.మీరంతా పోలీస్ లు మాత్రమే కాదు ప్రజల ఆశాభూమికలు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కేంద్రం డి.ఎస్.పి గిరిబాబు. ఇన్స్పెక్టర్ రవికుమార్. ఆర్ ఐ రమేష్. ఎస్సైలు. ఉమెన్ పి ఎస్ ఎస్సైలు. మహిళా కానిస్టేబుల్.వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడిబాట కార్యక్రమంపై మెదక్ జిల్లా కేంద్రంలో 10 కె రిలేవాక్

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10 : మెదక్ జిల్లా కేంద్రంలో 11 న బుధవారం నిర్వహించబోయే బడిబాట కార్యక్రమం 10 కే రిలే వాకింగ్ ను విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడిబాట ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా ఈ వాకింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మెదక్ పట్టణంలో ఉన్న పట్టణ వాసుల పిల్లలు బడిలో చేరే విధంగా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు.ఈ బడిబాట కార్యక్రమం ర్యాలీ ఉదయం 06.15 నిమిషాలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మంబోజి పల్లిలో ప్రారంభమై ఉదయం 8 గంటలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవుసులపల్లిలో



బడిబాట ప్రాముఖ్యతను జిల్లా కలెక్టర్ వివరిస్తారని అన్నారు. జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యా యులు, యువత నినాదాలతో పెద్ద ఎత్తున

ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. అనంతరంఈ కార్యక్రమం ముగుస్తుంది అన్నారు.

# కొమ్మినేని అరెస్టు అప్రజాస్వామికం ఏపీ ప్రభుత్వ తీరుపై జర్నలిస్టుల నిరసన

నాగర్‌కర్నూల్:జూన్ 10 ప్రజా జ్యోతి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టి జైలుకు తరలించడం అప్రజాస్వామికమైన చర్యగా సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్,పాదం వెంకటేశ్ అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడనిలో నల్లబ్యాడ్జీలు,ప్లకార్డులతో జర్నలిస్టులు నిరసన తిలిపారు.ఏపీ ప్రభుత్వం జర్నలిస్ట్ లపై కక్ష సాధింపుకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని,జర్నలిజంలో 50 ఏళ్ల అపార అనుభవం ఉన్న కొమ్మినేనిని అన్యాయంగా అరెస్ట్‌చేసి జైలులో పెట్టారని టీవీ డిబేట్‌లో మాట్లాడే విశ్లేషకుల వ్యాఖ్యలను జర్నలిస్టులకు,మీడియా సంస్థలకు ఆపాదించడం ఏంటని పాత్రికేయులపై చర్యలు తీసుకునేందుకు చట్టబద్ధ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్



ఇండియా ఉంటుందని,అక్రమ కేసులతో జైలులో పెట్టడం దుర్మార్గమని రాజకీయ కక్షలో భాగంగానే జర్నలిస్టులపై కేసులు,అరెస్ట్‌లకు పాల్పడుతూ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బాదం పరమేశ్, కాణాపురం ప్రదీప్, శ్రీనుబాబు, మల్లేశ్, రామ్‌లక్ష్మన్, వినయ్, శ్రీశైలం, సాదిక్ పాషా, పిన్నంశెట్టి సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేని అరెస్ట్ అప్రజా స్వామికం



నాగర్ కర్నూల్ జూన్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు ఆ ప్రజాస్వామి కం అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అచ్చంపేట డి విజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబు తీవ్రంగా ఖండించారు. విశ్లేషకుడి మాటలను 'సాక్షి' మీడియా ఖండించినప్పటికీ అరెస్ట్ చేశారన్నారు. 70 ఏళ్ల కొమ్మినేనిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి టాక్ షోలు చేసే వారు అనేక అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని.. కొమ్మినేనిపై పెట్టి నట్టు వారందరిపైనా అక్రమ కేసులు పెడతారా అని ఆయన దుయ్యబట్టారు. అదేవిధంగా మహిళలను కించపరిచేవిధంగా, వారి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఎవరూ మాట్లాడకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. లైవ్ షో చర్చలో పాల్గొన్న విశ్లేషకులు చేసే వ్యాఖ్యలను ఎడిట్ చేసే అవకాశం ఉండదన్నారు. ముందుగా రికార్డ్ చేసిన వీడియోలను మాత్రమే ఎడిట్ చేసే అవకాశం ఉంటుందని వాక్యానించారు. ఆ వ్యాఖ్యలకు సాక్షి మీడియా, కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ చెప్పినప్పటికీ కనీస ఎథిక్స్ పాటించకుండా మందులు తీసుకోనివ్వకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాక్షి కార్యాలయాలపై దాడి చేశారని, ఇలా మీడియా కార్యా లయాలపై రాజకీయ ప్రేరేపిత దాడులు సరైన విధానం కాదని తీవ్రంగా ఖండించారు.

## జిల్లాలో రేపు తెలంగాణ ఎస్.సి.,ఎస్. టి కమిషన్ పర్యటన

మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )

తెలంగాణ ఎస్.సి.,ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు జూన్ 12 జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.నేడు జూన్ 11 న మహబూబ్ నగర్ కు చేరుకుని రాత్రి బస చేస్తారని అన్నారు. తెలంగాణ ఎస్.సి., ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్ర నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేనికుంట్ల ప్రవీణ్ లు జూన్ 12 న కలెక్టర్ కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు భూ, అత్యాచార సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. లంచ్ అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు డి.సి.సి బ్యాంక్ సమీక్ష నిర్వహించి, సాయంత్రం 4.30 గంటలకు పోలేపల్లి సెజ్ ను సందర్శించనున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటన లో తెలిపారు.

## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఆయుష్ బులియన్ లిమిటెడ్

హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) : గతంలో ఎకెఎం క్రియేషన్స్ లిమిటెడ్‌గా పిలువబడే ఆయుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ ఈ ఏడాది మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.73.77 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కంపెనీ తన ప్రధాన విభాగాలలో బలమైన డిమాండ్, వ్యూహాత్మక వ్యాపార చొరవల కారణంగా ఆదాయం, లాభదాయకతలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఇది కంపెనీ యొక్క క్రమశిక్షణా ఆర్థిక నిర్వహణ, వృద్ధి వైపు దృష్టి సారించిన విధానాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

## అంగన్వాడి కేంద్రాల పున:ప్రారంభం పండగ వాతావరణంలో జరపాలి



మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) బుధవారం జరిగే అంగన్వాడి కేంద్రాల పున: ప్రారంభం పండగ వాతావరణంలో జరపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈ నెల 10 నుంచి 17 వరకు నిర్వహించనున్న

"అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం పై సిడిపిఓ లు, సూపర్వైజర్ల తో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తూ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, గ్రామ పెద్దలు, ఎస్ హెచ్ జీ మహిళలను పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా,శిశు , సంక్షేమ, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సన్మానించిన దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్



గద్వాల (ప్రజాజ్యోతి) జూన్ 10: జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ ఏర్పాటు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించిన తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ జర్నలిస్టుల సమస్యలను ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి జిల్లాలో ఉన్న సమస్యలు తెలపడంతో ఈసందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ ల ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు,గోపాల్,డి,ఆర్ శ్రీకాంత్,బండి కిరణ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న దాబాలు

**గ్రామాల్లో ఎనీటైం మద్యం**

**దాబాలో నాణ్యత లేని ఆహారం**

**పట్టించుకోని అధికారులు**

**తూతూ మంత్రంగా తనిఖీలు**








నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్10: నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలో మద్యం బ్లాక్‌లో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అధిక ధరలకు మద్యం విక్ర యిస్తూ పేదల శ్రమను దోచేస్తున్నారు.అయిన తమకు ఏమీ పట్టనట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు.మద్దూర్ మండలంలో 3 లైసెన్స్ మద్యం దుకాణా లున్నాయి.మద్దూర్ మండల కేంద్రంలోనూ బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్మకాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి.ఓ వైపు ప్రభుత్వం బెల్ట్‌షాపులపై ఉక్కు పాదం మోపుతమాని హెచ్చరిస్తున్న ప్పటికీ,మద్దూర్ మండలంలో మాత్రం బెల్ట్‌షాపులు కొన సాగుతుండడం గమనార్హం.

### తూతూ మంత్రంగా తనిఖీలు

ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నప్పటికీ, వారు ఏదో ఒక గ్రామంలో తనిఖీలు చేపడుతూ నాటుసారా బట్టీలపై మాత్రమే దాడులు చేస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ పరిధిలోని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు ఉంటే వాటిపై దాడి చేయడంలో ఏక్కడ కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ఉన్నాయి అధిక ధరలకు అమ్ముతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### గ్రామాల్లో ఎనీటైం మద్యం

గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులో సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది.గ్రామాల్లోని కూలి పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. మద్దూర్ నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు కంటే రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

### నాణ్యత లేని ఆహారం

దాబాల్లో నాణ్యతలేని ఆహారం అమ్ము తున్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలను అమ్ముతున్న యజమానులపై ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### పట్టించుకోని అధికారులు

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్ గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెూటళ్లు,కిరాణషాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి.టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జనే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు.మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్మిషన్ లేని డాబాలపైన బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎక్సైజ్ సీఐ వివరణ

ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరగా బెల్టు షాపులు,సిట్టింగ్‌లకు ఏటువంటి అనుమతులు లేవు అన్నారు. అనుమతులేని దాబాలపైన బెల్ట్ షాపుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 15 నుండి 30 వరకు పి.ఎం.ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అవగాహన సదస్సులు

**:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పి.ఎం.ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 15 నుండి 30 వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు, ఎం.పిం.డి.ఓ లతో జిల్లా కలెక్టర్ పి.ఎం.ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ మరియు దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పైఅవగాహన కలిగించుటకు



లబ్ధిదారులకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేకమైన క్యాంపులలో జన్మన్, ధర్తి ఆభా అభియాన్ కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి జిల్లాలోని ఎంపిక చేయబడిన గిరిజన నివాస గ్రామములలో దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఎం.పి.డి. ఓ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అవగాహన సదస్సు లు నిర్వహించి సంబంధిత మండల కమిటీల అధికారులు లబ్ది దారులకు అవగాహన కలిగించాలని, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, కె.సి. సి కార్డ్, జన్ ధన్ అకౌంట్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి మంజూరుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు జిల్లాలో జన్మన్, పి.ఎం.ధర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమము క్రింద ఎంపిక చేయబడిన గిరిజన నివాస గ్రామములలో పై కార్యక్రమాల యందు గిరిజన లబ్ధిదారులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్‌వాడీ బాటను విజయవంతం చేయాలి




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్10:** నారాయణపేట జిల్లాలో అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సూచించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు .అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో ప్రీస్కూల్ నమోదు కోసం ర్యాలీ నిర్వహించాలని, ప్రైవేట్ ప్రీస్కూల్ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.

పిల్లల తల్లిదండ్రులు మరియు తాతా అమ్మమ్మలు అందరూ ర్యాలీలో పాల్గొనేలా చేయాలన్నారు. ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాలలో వంటగదిలోని పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అందుబాటులో ఉన్న ప్రదేశాలలో పోషణ్ వాటిక కోసం సిద్ధం చేయాలని సూచించారు. అన్ని ప్రీస్కూల్ సామగ్రిని ప్రదర్శించాలన్నారు.అంగన్‌వాడీలతో సెల్ఫీ - తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, విఐపి లతో సెల్ఫీ తీసుకోవాలన్నారు. బుధవారం కోసం ఎగ్ బిర్యానీ మెనూను అనుసరించాలని చెప్పారు.కొత్త నమోదు కోసం ప్రీస్కూల్ పిల్లల గృహ సందర్శనలను చేయాలన్నారు. ప్రీస్కూల్ లర్నింగ్ కార్నర్ ను తయారు చేయాలని, కేంద్రాలలో బాలలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని ఆయన సూచించారు. కేంద్రాలలో సాముహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి, ప్రీస్కూల్ పుస్తకాలను ప్రదర్శించి, పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. విధిగా కేంద్రాలకు పిల్లలను పంపించేలా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ సన్మాన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ లు,సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి

**మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి**



**రాయపోల్ జూన్ 10 ప్రజా జ్యోతి** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించి పాఠశాలలను పరిరక్షించే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరిపై ఉందని మండల విద్యాశాఖ అధికారి సతనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో బడిబాటలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాలలు మూసివేసే పరిస్థితి వస్తుందని, అలాంటప్పుడు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా పోతాయని తల్లిదండ్రులందరూ వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత మెరుగైన విద్యాబోధన అందించబడుతుందన్నారు.గ్రామంలోని ప్రవేట్ పాఠశాలకు వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిహాొప్రభుత్వ పాఠశాలలోహాొచేరే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు సమాజం యొక్క భాగస్వామ్యం కావాలని ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్, పౌష్టికాహారం, ఉచితహాోట్ పుస్తకాలుహాొందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు రాజు, కనకా రెడ్డి, కనకయ్య, వివోఏ నరేందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధం శశికాంత్



**రాయపోల్ జూన్ 10 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో భాగంగా నూతనంగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం ప్రజ్ఞాపూర్ లో మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి పదవులలో ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాల నాయకులకు అవకాశాలు కల్పించడం జరిగింది అన్నారు. దానిలో భాగంగానే ఎస్సీ జాబితా నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీసీ కేటగిరి నుంచి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ఎస్టీ కేటగిరి నుంచి రామచంద్రనాయక్ డిప్యూటీ స్పీకర్ గా అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అనిల్ గౌడ్,రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుహాొంగరి దయాకర్,హాొండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తుడం ఇంద్రకరణ్, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి స్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్, నాయకులు గుండరం నర్సింలు,గొల్లపల్లి రమేష్,రాజు,యాదగిరి,

ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఫస్ట్ నవరత్నాల పరిక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి.**





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 10:** ఫస్ట్ నవరత్నాల శిక్షణా సెంటర్ లో గత మూడు నెలలుగా కంప్యూటర్ ఫ్యాషన్ డిజైనింగ్ బ్యూటీషన్ మగ్గం ట్రేడ్ లలో ఉచిత నైపుణ్య శిక్షణ పొందిన రెండవ బ్యాచ్ అభ్యర్థులకు సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో రేపు (11/06/2025) ఫైనల్ పరీక్షలను ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు వ్రాత పరీక్ష, తిరిగి మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్ ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష సెంటర్ ఆవరణలో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు పర్యవేక్షకులు గుండా మనోహర్. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్. సెట్విన్ విజయ్ కుమార్ నిజలింగప్ప.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్,జూన్.10 .( ప్రజా జ్యోతి )**మరమ్మతుల కారణంగా బోయినపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 .30 గంటల వరకు మహాత్మ నగర్ , బాపూజీ నగర్ , సౌజన్య కాలనీ , సీతారాం పురమ్ , జయ నగర్ ,శ్రీ సాయి రెసిడెన్సీ . సునయన టవర్స్ , కెనరా బ్యాంకు , బాలాజీ ఎనక్లేవ్ ప్రాంతాలలో అదేవిధంగా మధ్యాహ్నం 2 30 నిమిషాల నుండి సాయంత్రం 6 .30 వరకు పంచవటి కాలనీ , ధన లక్ష్మి కాలనీ , కళ్ళు కాంపౌండ్ , అశోక్ గార్డెన్ , భావన కాలనీ , మాలని కాలనీ , బాపూజీ నగర్ మెయిన్ రోడ్ నుండి సెంటర్ పాయింట్ చౌరస్తా ప్రాంతాలలో చెట్ల తొలగింపు , విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా బోయినపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో కాల్ చేయవల్సిన ఫోన్ నంబర్ లు 8712470559 . లేదా ఏడీఈ, 8712470348 , 8712470385 .

## నేడు ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన

నాగర్ కర్నూల్ : జూన్ 10 ప్రజాజ్యోతి తెలంగాణ ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లాను సందర్శించనున్నట్లు జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి రాంలాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.సందర్శనలో భాగంగా 11 తేదీ బుధవారం ఉ :10 గంటలకు కలెక్టరేట్ లోని సమావేశ భవనంలో జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారని అట్టి మీటింగ్ లో ఎస్సీ/ ఎస్టీ లపై అట్రాసిటీలు,భూములు,%ాజ% స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మొదలగు అంశముల పై రివ్యూ నిర్వహిస్తారని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మూతపడిన పాఠశాలలను పున ప్రారంభించాలి

**మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్**

**పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి**



జగదేవపూర్: జూన్ 10(ప్రజాజ్యోతి) గ్రామాల్లో మూత పడిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పునః ప్రారంభించాలని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ కె పరుశురాం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో కరోనా మహమ్మారి కంటే ముందు కొన్ని గ్రామాలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడేవని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత నిర్మల్ నగర్, రాంనగర్ పాఠశాలలు పూర్తిగా మూత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల్లో ప్రాథమిక విద్య చదువుతున్న వారు చాలామంది విద్యార్థులు ఉన్నారని వారంతా ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేటు పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్మల్ నగర్ లో నూతనంగా పాఠశాల భవనం ఉన్నప్పటికీ విద్యార్థులు లేక నిరుపయోగంగా మారిందన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ఆ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి మూతపడిన పాఠశాలలు ప్రారంభించాలని కోరారు. అలాగే అలిరాజ్ పేట గ్రామంలో గత ఏడాది ప్రభుత్వ పాఠశాల ప్రారంభించారని విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఉందన్నారు. ఆ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మరమ్మత్తు పనులు చేపట్టినట్లు వివరించారు. కాగా నేటికీ కొన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేపట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవులు పూర్తై పాఠశాలలు పునః ప్రారంభానికి సిద్ధమైనట్లు తెలిపారు. అయినప్పటికీ నేటికీ మరమ్మత్తు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో విద్యార్థులకు పాత సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆయా పాఠశాలలో నిలిచిపోయిన అమ్మ ఆదర్శ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**మహిళల రక్షణకు పెద్దపీట**

**ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి**

**హుస్నాబాద్ షీటీం బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య**




హుస్నాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించిహుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు.పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని,రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన వారిలో షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## కబడ్డీ పోటీలును ప్రారంభించిన ఎమ్మెల్యే

**చదువుతో పాటు క్రీడల్లో రణించాలి**

**ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ :జూన్ 10 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ద్రోణాచార్య స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ పోటీలకు దాతలుగా ఆనంద్ రెడ్డి మొదటి బహుమతికి 20,000,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు రెండవ బహుమతికి 10,000 జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి వినోద్,తృతీయ బహుమతి దాతగా తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ లు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు.త్వరలో నాగర్కర్నూల్ పట్టణం లో స్టేడియం నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట..అంగన్‌వాడీ బాట

**సిడిపిఓ సరిత**




జగదేవపూర్: జూన్ 10(ప్రజాజ్యోతి) అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంచేందుకు అమ్మ మాట..అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిడిపిఓ సరిత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఫర్నిచర్ వసతులను, పూర్వ ప్రాథమిక విద్య బోధన మరియు పాఠ్యపుస్తకాలు, ప్రైమరీ స్కూల్ ఆవరణలోని కేంద్రాలకు ఏకరూప దుస్తులు గురించి వివరించారు. అలాగే ఈ సంవత్సరం అంగన్ వాడి నుండి ప్రైవేటు పంపలనుకున్న పిల్లల తల్లి దండ్రులకు సమావేశం నిర్వహించి వారికి అంగన్ వాడి లోనే ప్రీ స్కూల్ కంటిన్యూ చేయాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే పిల్లలకు ఎగ్ బిర్యానీ లేదా ఎగ్ పలావ్ ఏర్పాటు చేసిన బోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కవిత, వి ఓ శివ లక్ష్మీ, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్, సెక్టార్ సూపర్ వైజర్ భవానీ, అంగన్‌వాడీ టీచర్ వాణి, సంతోష, ఆయా అంగన్ వాడి పిల్లలు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వం లేని మహిళలను సభ్యులుగా చేర్పించాలి

**మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మహిళా స్వయం సహాయక సంఘాల లో (ఎస్.హెచ్.జి) లలో చేరకుండా బయట ఉన్న మహిళలను సభ్యులుగా చేర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎం.పి.డి. ఓ.లు, ఎం.పి. ఓ.లు, ఏ.పి.ఎం.లు, గృహ నిర్మాణ శాఖ డి.ఈ.లు, ఏ. ఈ.లతో వి బెక్స్ నిర్వహించి మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ఉపాధి హామీ వేతనం, నర్సరీలు, వయోజన విద్య ఉల్లాస్ ద్వారా వాలంటీర్లు, నిరక్ష్య రాస్యులు గుర్తింపు, పి.ఎం.విశ్వ కర్మ,స్కూల్ యూనిఫాం స్టిచింగ్, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు లోగా మహిళా స్వయం సహాయక సంఘాల లో నూరు శాతం మహిళలును చేర్పించాలని అన్నారు.ప్రతి గ్రామ సంఘం , సీనియర్ సిటిజన్ ఎస్.హెచ్.జి. ఏర్పాటుచేయాలని సూచించారు. వయోజన విద్య ఉల్లాస్ కార్యక్రమంలో 64000 మంది ఎస్ ఎస్ జి నిరక్ష రాస్యులైన మహిళలను చదవడం, రాయడం నేర్పించేందుకు 22 వేల మంది మహిళలు సమాచారం అందించారని, మిగతా లక్ష్యం ప్రకారం మహిళలు సమాచారం అదేవిధంగా వాలంటీర్లను గుర్తించి నిర్ణీత ప్రొఫార్మర్లో పంపించాలని అన్నారు. మండలం కు 3 వేల మంది ఎస్.హెచ్.జి.నిరక్షరాస్యులను గుర్తించాలని అన్నారు.

కొత్తగా ఏర్పడిన ఎస్.హెచ్.జి లీడర్ లకు శిక్షణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు.బ్యాంక్ లింకేజి కింద 385 కోట్ల రుణం ఇవ్వాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 94 కోట్ల రూ.లు ఇవ్వాల్సి ఉండగా 15 కోట్ల రూ.లు మాత్రమే పూర్తి అయిందని, బ్యాంక్ లింకేజీ కింద రుణ లక్ష్యం పూర్తి చేసేలా మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.






మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు వేతనం తక్కువగా ఉందని,వారికి సరైన కొలతలతో పని ఇచ్చి వేతనం పెంచాలని అన్నారు. ముఖ్యంగా మహబూబ్ నగర్,కోయిల్ కొండ,హన్వాడ, మూసా పేట మండలం సరాసరి వేతనం చాలా తక్కువ ఉందని అన్నారు.

నర్సరీలు,మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వడం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నెల 10 నుంచి 17 వరకు అమ్మ మాట అంగన్వాడి బాటకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు అంగన్వాడి లు పునః ప్రారంభం అవుతాయని, ఈ నెల 12 న పాఠశాలలు కూడా తిరిగి ప్రారంభం కానున్నట్లు, పాఠశాలలు, అంగన్వాడి లు పారిశుధ్యం చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. 3ం సంవత్సరం ల వయస్సు ఉన్న పిల్లలను అంగన్వాడీ లలో, 5ం వయస్సు పిల్లలను బడి బాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో చేర్పించాలని అన్నారు.నేడు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో ఎం.పి.డి. ఓ.లు పాల్గొని పండుగ వాతావరణం లో నిర్వహించాలని అన్నారు.పి.ఎం.విశ్వ కర్మ ద్వారా జిల్లాలో 17 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు,వాటిని పరిశీలించి పంచాయతీ కార్యదర్శులు ఆన్ లైన్ లో పంపించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో వివిధ దశలలో జిల్లాలో 187 మందికి నిధులు విడుదాల చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని త్వరగా గ్రౌండింగ్ చేయాలని అన్నారు.మండల స్థాయి లో ధరల కమిటీ లు మేస్త్రీ,ఇతర చార్జీలు ఎక్కువ లేకుండా చూడాలని అన్నారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.అర్.డి. ఓ నర్సింహులు, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం

**తొగుట సీఐ లతీఫ్**

**రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి**



**రాయపోల్ 10 ప్రజా జ్యోతి.** నేరాలు నియంత్రణకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన చాలావరకు దొంగతనాలు నివారించే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలు తగ్గుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువకులు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని. ముఖ్యంగా గంజాయి. మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని ఆయన యువతకు సూచించారు. మంచి మార్గంలో నడుచుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి. గ్రామ నాయకులు ఐలాపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీ రద్దు అయ్యేదాకా ఏ పండగా చెయ్యం పెద్ద ధన్వాడ రైతులు

**మా గ్రామస్తులు జైల్లో ఉన్నారా ఎలా పండగ చేయమంటారు**

**మా గ్రామస్తులమంతా ఏకమై పండగ చేయకూడదని నిర్ణయించుకున్నాం**

**ఇథనాల్ కంపెనీ రద్దే మాకు పెద్ద పండగ**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 10:** జూన్ 11వ తేదీన రైతుల పండగ ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు విత్తనాలు వేయడం కోసం పంటపొలాలు సిద్దం చేసుకునే పండగ అయితే రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ ప్రజలు ఈ పండగ జరుపుకునే పరిస్థితి కనిపించడం లేదు.ఎందుకంటే మా పిల్లలు,మా గ్రామం వారు జైలులో ఉండగా మేము ఏరువాక పౌర్ణమి ఎలా చేసుకుంటాం.మా వాళ్ళు జైల నుండి విడుదల వరకు మేము పండగ చేయం,ఎందుకంటే ప్రతి ఏడాది చాలా ఘనంగా చేసుకునేటోళ్లం,కానీ ఈ ఇథనాల్ కంపెనీ వచ్చి మా బ్రతుకులలో చీకటి నింపుతుంది.అందుకోసం మా గ్రామంలో అందరం ఏకమై పండగ చేయరాదని నిర్ణయించుకున్నాం అని రైతులు ఆవేదన చెందుతూ తెలుపుతున్నారు.

## ప్రైవేటు బడి వద్దు,ప్రభుత్వ బడి ముద్దు



**మన్మర్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్**

**షాబాద్ జూన్ 10(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు షాబాద్ మండలంలోని మన్మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు,ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల మన్మర్రి ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట పుస్తకాలు,రెండు జతల ఏకరూప దుస్తులు,ఉదయం రాగి జావా,మధ్యాహ్నం పౌషిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు,బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని,ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని,ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని,మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన,గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూన్నారని తెలిపి విద్యార్థులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్,రమేష్ జంగయ్య శామలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి రజని




**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని సఖి కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల కార్మికుల చట్టం బాల్య వివాహాల చట్టం మోటార్ వెహికల్ చట్టం క్రైమ్ గురించి వివరించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం ఇంచార్జ్ కవిత, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ భాస్కర్, ఫైనాన్స్ స్పెషలిస్ట్ లిటరసీ సుమ, మహిళా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్, జూన్ 10 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల రామాలయంలో జేష్ట మాసంలోని పౌర్ణమి అనగా ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం 11గం లకు సామూహిక శ్రీ రామా సహిత సత్య నారాయణ స్వామి వ్రతాలు జరుగనున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. అనంతరం వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాల పంపిణి తో పాటు అన్న ప్రసాద పంపిణి ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షలు పొందాలని ఆయన కోరారు.

## నూతన మంత్రిని సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు..



**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం హైదరాబాద్ నుంచి మక్తల్ కు వెళు తుండగా మార్గ మధ్యలో అయిన దేవరకద్ర పెట్రోల్ బంక్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారక్ అలీ, కొండ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకంపై శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించిన శేరి సతీష్ రెడ్డి, ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు.

ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందించదగినవారన్నారు. ఆయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా బండి రమేష్ నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి బండి రమేష్ చేస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి ఈ పదవిని అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బండి రమేష్ కు ఈ పదవి రావడంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు

## జేష్ట పౌర్ణమి జాతర ముగింపు కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి పొన్నం

### ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్ రావు వెల్లడి



**హుస్నాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి):** దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ జాతర నేపథ్యంలో జేష్ట పౌర్ణమి నేడు (బుధవారం) ఉదయం 7 గంటలకు గౌడ కులస్తులచే శ్రీ అమ్మవారికి స్వామివారికి బాషికాలు విప్పడంతో జాతర ముగియనున్నది. అనంతరం ఉదయం 8 గంటలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంజుల దంపతులు అమ్మవారికి దాతలచే తయారు చేయించిన భుజములకు వెండి తొడుగులు అలంకరించనున్నారు. దేవస్థానం ముఖమండపం నందు చండీ హోమం నిర్వహించడం జరుగుతుందని తదుపరి ప్రసాద వితరణ జరుగును కావున ఈ కార్యక్రమానికి విచ్చేసి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ ఈవో కిషన్ రావు, ట్రస్టు బోర్డు సభ్యులు వెల్లడించారు.

## నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,కే రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జాతీయ నూనె గింజల పథకము కింద సోయాబీన్ 2500 ఎకరాలలో సాగు లక్ష్యంగా ముందుకు

## జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్




**సంగారెడ్డి , జూన్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మంగళవారం నాడు కలెక్టరేట్ ఆడిటోరియం నందు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, సంజీవ రావు అధ్య క్షతన వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది.ఇందులో ముఖ్యంగా జాతీయ నూనె గింజల పథకము కింద సోయాబీన్ 2500 ఎకరాలలో మొగడంపల్లి, కోహీర్, నారాయణఖేడ్, కంగి మండలాలలో అమలుచేయుటకు జిల్లాస్థాయి కమిటి లో తీర్మానం చేయనైనది. ముఖ్యంగా ఈ పథకాన్ని ల ద్వారా అమలు చేయుటకు దిశ నిర్దేశం చేయనైనది.ఉద్యానవన శాఖ ద్వారా 2025-26 సం౹౹ గాను ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి ఒక్కొక్క %ూజుూ% క్లస్టర్కు 25 ఎకరాల చొప్పన లక్ష్యాన్ని జిల్లా %ూ౹౹% . కలెక్టర్ సూచించారు. ఇందుకు అవసరం అయ్యే అన్ని రకాల సబ్సిడీలను ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు సరియైన సమయంలో ఇప్పిచ్చేవిధంగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా జిల్లాలో అధిక విస్తీరంలో ఆయిల్ పామ్ సాగు జరిగేవిధంగా చూడాలని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ గారు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు. డీలర్లు అందరు కచ్చితంగా విత్తన చట్టం, ఎరువుల చట్టం మరియు పురుగు మందుల చట్టానికి లోబడి తమ వ్యాపారాలు కొనసాగించాలని సూచించారు రైతులకు నాణ్యమైన విత్తనాలు



మాత్రమే సరఫరా చేయాలని, కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా రశీదు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైన రైతులకు సకిలీ విత్తనాలు అమ్మినట్లు రుజువైతే. ఆ డీలర్పైన వితన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అడిషనల్ యస్. పి గారు మాట్లాడుతు డీలర్లు అందరు విత్తనాలుగాని, ఎరువులు గాని ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకంటే అధికంగా అమ్మకూడదని మరియు ఎవరైన దళారులు గ్రామాలలో లూజు ప్యాకెట్లు గాని బట్ట సంచులలోగాని అమ్మినట్లు గుర్తిస్తే అలాంటి సమాచారాన్ని వెంటనే వ్యవసాయ అధికారులకుగాని, పోలీస్ అధికారు లకు గాని తెలియజేస్తే వెంటనె వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయడం జరుగుతుంది. అని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గారు మాట్లాడుతు... డీలర్లు అందరు కచ్చితంగా విత్తన చట్టం, ఎరువుల చట్టం, పురుగుమందుల చట్టాలకు లోబడి తమ వ్యాపారాలు చేయాలని, ఎక్కడైన నకిలి విత్తనాలు అమ్మి నట్లు గుర్తిస్తే వెంటనె వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ టీమ్స్ జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో, మరియు మండల స్థాయిలో వ్యవసాయశాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టీమ్స్ ప్రతిరోజు వివిధ డీలర్ షాప్లనందు... ఎక్కడైన నకిలి విత్తనాలు అమ్మి నట్లు గుర్తిస్తే వెంటనే వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ టీమ్స్ ప్రతిరోజు వివిధ డీలర్ షాప్లనందు, గోదాములలో తనిఖీలు చేయడం జరుగుతుంది మరియు ఎరువులు, విత్తనాలు గాని కృత్రిమ కొరతను సృష్టించ వద్దని డీలర్లను ఆదేశించారు .ఈ కార్యక్ర మంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు .

# అంగన్వాడి పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా



**రాయపోల్ జూన్ 10 ప్రజా జ్యోతి** అమ్మమాట అంగన్వాడి బాట అని అమ్మలాంటి లాలన అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ, ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుత ుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటు నందించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు సరస్వతి, పున్నమ్మ, ఆయా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ముద్దుబిడ్డ మంత్రికి ఘన స్వాగతం..



**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** ముదిరాజ్ ముద్దుబిడ్డ అయినా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా తన గ్రామానికి వెళ్తుండగా దేవరకద్రలో ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం మంత్రికి ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం నుంచి వాకిటి శ్రీవారికి మంత్రి పదవి రావడం ఎంతో హర్షించదగ్గ విషయం అని నాయకులు అన్నారు.మంత్రికి ఘన స్వాగతం పలికిన వారిలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఓబిసి కార్యదర్శి టి సి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి అమృత రఘు వర్మ,, వెంకట్ రాములు, బుచ్చన్న, చంద్రమౌళి, నరేష్, ఉషన్న, ముదిరాజ్ సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ నగర్‌లో అమ్మ మాట..అంగన్‌వాడీ బాట



**జగదేవపూర్: జూన్ 10(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం నిర్మల్ నగర్ గ్రామంలో మంగళవారం అంగన్వాడి టీచర్ అనిత ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం అంగన్వాడి కేంద్రాన్ని తోరణాలతో అలంకరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి అమ్మ మాట అంగన్వాడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వివరించారు. అలాగే అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. మొదటిరోజు పిల్లలకు ఏక్ పలావ్ పిల్లలకు వడ్డించారు. కార్యక్రమంలో కార్యదర్శి మమత, ఆయా తార, ఆశా వర్కర్ మహేశ్వరి, పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో తెలంగాణ పిసిసి మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం..!



**నందిగామ, జూన్ 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, దేపల్లె కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకం

**శుభాకాంక్షలు తెలియజేసిన యువ నేత గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తూ పార్టీ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన బండి రమేష్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) వైస్ ప్రెసిడెంట్ పదవి లభించడం పట్ల కూకట్ పల్లి యువ కాంగ్రెస్ నేత గాదె శివ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన బండి రమేష్‌కు ఈ పదవి రావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గత కొంతకాలంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో స్తబ్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి బండి రమేష్ నాయకత్వంలో మళ్ళీ ప్రాణం పోసి, పూర్వ వైభవాన్ని తెచ్చారని అభినందించారు. ప్రజల సమస్యలను పాదయాత్రల ద్వారా గుర్తించి వాటిని పరిష్కరించడంలో బండి రమేష్ ముందున్నారని అందుకే ప్రజల మన్ననలు ఆయనకి అభినందనలుగా మారాయని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగానే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందన్నారు. బండి రమేష్‌కు నియోజకవర్గం లోని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో శుభాకాంక్షలు తెలుపుతున్నారని, ఈ పదవితో మరింత గా నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్యాశాల వర్క్ షాప్ సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు




**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన హుడా కాలనీ లో డివిజన్ కార్యశాల వర్క్ షాప్ సమావేశం నిర్వహించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ లో బీజేపీ రాష్ట్ర , జిల్లా పార్టీ సూచన మేరకు ప్రియతమ నాయకుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలన,యోగా దినోత్సవం , డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ , ప్రపంచ పర్యావరణ దినోత్సవం,ఎమర్జెన్సీ డే, మన్ కీ బాత్,ఇతర విషయాలపై ముందస్తు కార్యాచరణ చేయడం జరిగింది,ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వినయ,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు దేవానంద్ యాదవ్,సత్యనారాయణ రాజు,పవన్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో,ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ,డివిజన్ బీజేపీ మహిళా నాయకురాలు నిర్మల,కార్యదర్శి సుబ్బారావు,రాజు యాదవ్, డివిజన్ బీజేపీ కార్యవర్గసభ్యులు రాజు గౌడ్,ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి,డివిజన్ బిజెపి నాయకులు పాలం శ్రీనివాస్, నరసింహ యాదవ్,శ్రీకాంత్,పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# బాలానగర్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలుపై అధికారులతో సమీక్షా సమావేశం

**ఇందిరమ్మండ్ల విషయంలో ప్రజలు అయోమయంలో ఉన్నారు... ప్రభుత్వం తగిన వివరణ ఇవ్వాలి**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి మౌలిక సదుపాయాలు కల్పించానని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంజూరు అయిన అభివృద్ధి పనులు కూడా ముందుకు సాగడం లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

మంగళవారం బాలానగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలన చేశారు. ముందుగా దిల్ ఖుష్ నగర్ లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ హైటెన్షన్ లైన్లు సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ గురించి ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా సమస్యను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేశారు. అనంతరం బాలానగర్ వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు కాలనీలో రోడ్డు సమస్య, ఇతర కాలనీలో డ్రైనేజ్, విద్యుత్తు, స్ట్రీట్ లైట్ మొదలగు సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకు రాగా.. ఆయా సంబంధించిన విభాగ అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే చాలామంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అయోమయంలో ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి తగిన వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. అలాగే గత పది ఏళ్ల కాలంలో బాలానగర్ ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని ఫ్లైఓవర్లు, రోడ్లు మంచినీటి పైప్లైన్లు ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలతో డివిజన్ ను తీర్చిదిద్దామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాట అటు ఉంచితే నిధులు మంజూరైనా పెండింగ్ పనులు కూడా పూర్తి చేయటం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకునీ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలను మెరుగ్గా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బోజ్జి శ్రీకాంత్**



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బోజ్జి శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం విద్యార్థులను విద్య రంగానికి దూరం చేయడంలో భాగమేనని గత కేసీఆర్ పాలనలో ఉన్న దౌర్భాగ్యమైన పరిపాలననే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము అనుసరిస్తున్నదని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, వివిధ వర్గాల పేద ప్రజల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా ( పిడిఎస్ యు) డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం.1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం.1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం. ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి₹1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని రక్షణ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హలో కిడ్స్ పాఠశాల పై నిర్మిస్తున్న అదనపు అంతస్తు ను తొలగించాలి

**మిద్దెల మల్లారెడ్డి**




**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** లింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో గల ప్లాట్ నెంబర్ 258 హలో కిడ్స్ స్కూల్ యజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా భవనంపై అదనపు అంతస్తు నిర్మిస్తున్న పట్టించుకోని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు. శ్రీరామ్ నగర్ ప్రధాన రహదారి పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా అదన్నపు అంతస్తు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 20 ప్రశాంతి మేడం కి ఏసీపీ వెంకటరమణ కి టిపిఎస్ కి చైన్ మెన్ మల్లేష్ కి తెలియపరచడం ఏమనగా భావి భారత పౌరుల జీవితాలతో ఆడుకుంటున్నా హలో కిడ్స్ స్కూల్ యజమాన్యం గత రెండు నెలలు సెలవులలో ఉన్నప్పుడు అదనపు అంతస్తు వేసుకొంగా మేము వద్దని అనలేము కానీ రేపు స్కూలు మొదలయ్యే ముందట ఇప్పుడు చెక్క కొట్టి అదనపు అంతస్తు వేస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా తమరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సెంట్రింగ్ ను తీసేసి భావి భారత పౌరుల జీవితాలను కాపాడగలరని నిరంతరం ప్రజల కోసం పరితపించే మీ మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.ఎందుకంటే ఒకపక్క స్కూలు చిన్న చిన్న పిల్లలు స్కూలుకు వెళ్తా ఉంటే పైనుంచి ఏ చక్కనో ఇటుక పెల్లానో ఏ సిమెంట్ రాయొ పడితే పిల్లలు ప్రాణాలతో ఉంటారా ఒక్కసారి ఆలోచించండి తమరు విధులు ఎలా నిర్వహిస్తున్నారో ప్రజలకు తెలుసు కానీ తమరు తమరి కుటుంబాల కొరకు 90 శాతం పనిచేసిన కానీ ఒక 10 శాతం ప్రజల కోసం చేయగలరని విన్నవించుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఆ పది శాతం లో ఈ స్కూలు పైన వేసిన చెక్కను తీసివేసి ప్రజల ప్రాణాలు కాపాడగలరని తమరికి కోరుచున్నాను అని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ఆలోచించే కంటే ప్రమాదము పొంచి ఉన్నప్పుడు ఆ ప్రమాదం జరగకుండా చూడడమే మానవత లక్షణం తమరు అనుకుంటుండొచ్చు ఏదైనా జరగరానిది జరుగుతే ఏముందిలే సస్పెండ్ చేస్తారు మళ్లీ కొన్ని రోజులలో ఏదో ఒక ఊర్లో ఉద్యోగం చేస్తాము అని కానీ మేము ఊరుకునే ప్రసక్తి లేదు ఇలాంటి జరగరాని జరుగుతుంటే తమరిని ఏం చేయాలో ప్రజలే నిర్ణయిస్తారు రేపు మా ప్రభుత్వం వచ్చినంక కచ్చితంగా తమరు ఎక్కడ పని పని చేసిన గాని వదిలే ప్రసక్తే లేదు అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలలో నూతన ఉత్సాహం

**బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు**

**కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుంది**

**బండి రమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు**





కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) : తెలంగాణ పిసిసి పార్టీ పదవుల్లో కార్యవర్గ విస్తరణలో కూకట్పల్లికి సముచితస్థానం లభించి ది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో నాయకులు రమేష్ ని కలిసి పుష్ప గుచ్చాలు, బొకేలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి నగరంలో ఒక్క ఎమ్మెల్యే లేకుండా పోయారు. దీంతో పార్టీ తరపున పోటీ చేసిన వారిని ఇన్చార్జిలుగా అధిష్టానం నియమించింది. దీంతో నియోజ కవర్గాల్లో పార్టీకి కొంతమేర జోష్ వచ్చింది. కూకట్ పల్లి నుండి పోటీ చేసిన రమేష్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులయ్యారు. నాటినుండి నిత్యం పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా ఎంత పెద్దదైనా పరిష్కరించేందుకు శక్తిమేర కృషి చేసారు. దీంతో ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క కూకట్ పల్లి నియోజకవర్గం నుంచే 20వేల ఓట్లు అధికంగా సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా రమేష్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న విధానం కార్యకర్తలు లకు అందుబాటులో ఉన్న తీరు సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపే చొరవ నిజాయితీ, పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానం అధిష్టానం దృష్టిలో పడింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో రమేష్ ని మాత్రమే పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేలా చేసింది. దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి మరణంతో ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సరైన నాయకత్వం లేక పార్టీ శ్రేణులు పూర్తిగా డీలాపడ్డాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాంగ్రెస్ నాయకుల పై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టి వేధించి పార్టీని పూర్తిగా బలహీనపరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాటంతో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో అధికారంలోకి రావడం మళ్లీ పార్టీ పునర్జీవం పొందినట్లయి% ది. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రమేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గ లో పోటీలో దింపారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రమేష్ ముందుండి పార్టీని నడిపిస్తున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ పిజెఆర్ ను మరిపించేలా రమేష్ ప్రజల కోసం, కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. రమేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అధిష్టానంతో పాటు నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు, తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్**



కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీలోని ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకకు కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని హరికృష్ణ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ పుట్టినరోజు వేడుకలలో జనసేనపార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగి నీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొని హరికృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నిమ్జ్ భూములకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్.**





సంగారెడ్డి , జూన్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- మొదటి దశలో సేకరించిన భూములకు సంబంధించి రక్షణ కంచెలు పరిహార చెల్లింపు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి నిమ్జ్ అధికారులు రెవెన్యూ అధికారులతో భూసేకరణ సమీక్ష సమావేశం నిర్వహించారు.12630 ఎకరాలు లక్ష్యానికి ఇప్పటికే 7300 ఎకరాలు భూసేకరణ పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ప్రాజెక్ట్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు మెరుగుపరతాయని ప్రత్యేక కార్యదర్శి పేర్కొన్నారు. భూములు ఇచ్చినరైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లింపు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలో నిమ్జ్ ఏర్పాటుకు సంబంధించి ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇంకా సేకరించవలసిన భూ సేకరణ వివరాలు , తరతర అంశాలను కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నిమ్జ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి ప్రాజెక్టును సకాలంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి పరిహార పంపిణీ వేగవంతం చేయాలని,రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందన్నారు. టిజిఐఐసి వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

**సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి**

**కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ యాదగిరి**



రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి) పేదలకు ఇచ్చిన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ యాదగిరి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కేవిల్ చారి నగర్ కాలనీలో పేద ప్రజల కొరకు ఇచ్చిన ప్రభుత్వ పట్టాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమిస్తున్నారని దానిని కాపాడాలని కోరుతూ మంగళవారం శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ యాదగిరి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ తరపున గత ఎన్నో సంవత్సరాలుగా పోరాడి పేద ప్రజల కొరకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని పోరాడితే 1997 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని పేదలకు ఇండ్ల పట్టాల కొరకు 51 పట్టాలు ఇచ్చింది. అయితే పక్కనే ఉన్న భూమి యజమాని జనార్దన్ రెడ్డి, మరో పక్కన మల్లారెడ్డి అనే ఇద్దరు తమ భూమి భూభాగం కాకుండా ప్రభుత్వం కేటాయించిన ఇండ్లపట్టాలలోకి వచ్చి ఫ్రీ కాస్ట్ వేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల పట్టాదారులకు నష్టం కలవకుండా ఆక్రమించి ప్రహరీ నిర్మించిన దానిని కూల్చివేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మధ్యాహ్న భోజనం వంటకాలలో పరిశుభ్రత పాటించాలి

**శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్**




రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజాజ్యోతి) మధ్యాహ్న భోజనం వంటకాలలో పరిశుభ్రత పాటించాలని శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం నూతన విద్యా సంవత్సరం ఆరంభ పనుల్లో భాగంగ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచడం,పేదరికం ద్వారా విద్యను దూరం కాకుండా , పిల్లలలో సరైన పోషక ఆహారం అందించి వారి ఆరోగ్యపరమైన వృద్ధిని పెంచే లక్ష్యంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా అమలు చేస్తున్న మధ్యన భోజన పథకం ఏజెన్సీలు, కార్మికులతో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వంటకాలు చేసేటప్పుడు పాఠశాలలోని వంటగదిని పూర్తిగా శు భ్రం చేసుకొని , వంటగదికి సున్నాలు వేసుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.నాణ్యత కల్గిన వంట సామగ్రితో , వంటలు రుచికరంగా మెను ప్రకారం పరిశు భ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు.డైనింగ్ హాల్ ఉన్న పాఠశాలలో విధిగా డైనింగ్ హాల్ కూడా శుభ్రం చేసుకొని ఉపయోగించుకోవాని అన్నారు. విద్యార్థులకు భోజనం అందించే సమయంలో శు భ్రతను పాటించాలని కోరారు. ఇప్పటికే శంషాబాద్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిధి గ్రామ పంచాయతీ, శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం వారి సహాయంతో అన్ని పాఠశాలల పరిధిలో శానిటేషన్ పనులు పూర్తి చేసుకొని పాఠశాలలు పునః ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఉపాధ్యాయులు దత్తం రెడ్డి , బాలరాజ్ మరియు నరేందర్ , మండల , కాంప్లెక్స్ సిబ్బంది,మధ్యన భోజన ఏజెన్సీలు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 169 కేసులు పరిష్కారం



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** వాహనదారులు పెండింగ్ కేసులు ఉంటే లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి కే లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కోర్టు సముదాయంలో రెండవ రోజు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి కే లక్ష్మణ్ పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 93 పరిష్కారం అయ్యాయని రెండు లక్షల 75000 రూపాయలు జరిమానాలు చెల్లించారన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 76 కేసులు పరిష్కారం కాగా 1, 02,500 రూపాయలు జరిమానాలు చెల్లించారని తెలిపారు. మొత్తం 169 కేసులు పరిష్కారం కాగా 3లక్షల 78 వేల రూపాయలు జరిమానాల ద్వారా చెల్లించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల గురించి వివరించారు. త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపకూడదని, రాంగ్ సైడ్ లో వాహనాన్ని నడపొద్దు అని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. చేవెళ్లలో జరుగుతున్న లోక్ అదాలత్ ను పెండింగ్ కేసులు ఉన్న వాహనాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## థియేటర్లలోకి 13న హౌటు ట్రైన్ యువర్ డ్రాగన్ సినిమా



**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**

యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్) డిస్కవరీ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేసిన డ్రీమ్‌వర్క్స్ అనిమేషన్‌లు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సినిమా 'హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్' ను లైవ్-యాక్షన్ ఎపిక్‌గా తిరిగి ప్రెజెంట్ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇది 2025 జూన్ 13న థియేటర్‌లలో విడుదల కానుందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు సార్లు అకాడమీ అవార్డు నామినీ, గోల్డెన్ గ్లోబ్ విజేత డీన్ డెబ్లాయిస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో, బెర్క్ అనే ఊరులోని మాయాజాలాన్ని కొత్తగా పరిచయం చేయనున్నారని తెలిపారు. ఈ కథలో కేంద్ర పాత్ర హికప్‌గా మేసన్ థేమ్స్ కనిపించనున్నాడని తెలిపారు. ఇది చాతుర్యం, ధైర్యంతో కూడిన పాత్ర అన్నారు. బాఫ్టా నామినీ నికో పార్కర్, ధైర్యవంతమైన అస్ట్రిడ్‌గా నటించనున్నారని తెలిపారు. హికప్ తండ్రిగా, బెర్క్ నాయకుడిగా, స్టోయిక్ ది వాస్ట్ పాత్రలో జెరార్డ్ బట్లర్ మళ్లీ తెరపై కనువిందు చేస్తారని తెలిపారు. నిక్ ఫ్రాస్ట్, జూలియన్ డెనిసన్, గాబ్రియల్ హొవెల్, బ్రోన్విన్ జేమ్స్, హ్యారీ ట్రెవాల్డ్‌విన్, రూత్ కోడ్, పీటర్ సేరఫినోవిచ్, ముర్రే మాకార్తర్ తదితరులు నటిస్తున్నట్లు చెప్పారు.

## రియల్ వరల్డ్ టెక్ ప్రాజెక్ట్స్ మెకాట్రానిక్స్‌కి

# అడుగుపెట్టిన యువ ఆవిష్కర్తలు



**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన 9వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులు స్కిల్‌షార్క్ ఎడ్యూటెక్‌తో కలిసి ఇన్నోవేషన్ డే సందర్భంగా నిర్వహించిన మెకాట్రానిక్స్ ప్రపంచాన్ని అన్వేషిస్తూ, జిజ్ఞాస, సృజనాత్మకత సహకారం ప్రధానంగా నిలిచాయి. ఇది క్యాప్జెమినీ ఇండియా యొక్క అప్లైడ్ ఇన్నోవేషన్ ఎక్స్చేంజ్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులను పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా,అభివృద్ధిలో ఉన్న టెక్నాలజీలు నిజ జీవిత సవాళ్లను ఎలా పరిష్కరిస్తాయో అర్థం చేసుకునేలా చేయడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ ప్రయోగాత్మకమైన విద్యా ప్రోగ్రాం స్కిల్‌షార్క్ యొక్క సర్టిఫైడ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా 14 రోజుల హైబ్రిడ్ తరహాలో, వర్చువల్ లెర్నింగ్‌తో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని కలిపి నిర్వహించబడింది. క్యాప్జెమినీ నిర్వహించిన డెమో డే సందర్భంగా విద్యార్థులు డ్రోన్లు, సెన్సార్లు, హెచ్ వి ఎ సి సిస్టమ్స్, ఎ ఐ టూల్స్ వంటి సాధనాలను ఉపయోగించి ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందారు. మంగళవారం ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు అభివృద్ధి చేసిన ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ ప్రాజెక్టులు నిలిచాయి. ఇవి వారి సృజనాత్మకత మరియు సాంకేతిక అవగాహనను ప్రతిబింబించాయి. ప్రాజెక్ట్‌లలో అత్యవసర సహాయ సరఫరా కోసం డిజైన్ చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ డ్రోన్, మానసిక ఆరోగ్య పర్యవేక్షణ సంక్షేమం కోసం మెంటల్ హెల్త్ మానిటరింగ్ రోబోట్, ఒత్తిడి,ఉత్పాదకతను నిర్వహించేందుకు ఎ ఐ ఆధారిత టైం కంపానియన్ యాప్ వంటి వాటినీ అభివృద్ధి చేశారు. ఇషిత అద్లాఖా, 12వ తరగతి విద్యార్థిని మాట్లాడుతూ...ప్రతి రోజు టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఏది ఎలా పనిచేస్తుందో, నిజ జీవిత సమస్యల పరిష్కారానికి ఎలా ఉపయోగపడుతుందో మనం తెలుసుకోవడం చాలా అవసరం. చాలాసార్లు పాఠశాలల్లో మేము పుస్తకాలకే పరిమితం అవుతాం, కానీ ఇక్కడ మేము సెన్సార్లు, డ్రోన్లు, ఎ ఐ లాంటి టెక్నాలజీలను ప్రాక్టికల్‌గా రూపొందించి వినియోగించాం. ఇది ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది, స్ఫూర్తినిచ్చింది, రాబోయే రోజుల్లో రోబోటిక్స్, ఏ ఐ వైపు మరింత ఆసక్తిగా ముందుకు పోవాలని నాలో నమ్మకాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంల్లో టెక్నాలజీకి మించి, సమస్యల పరిష్కారం, డిజైన్ థింకింగ్, టీమ్‌వర్క్, మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత చర్చల వంటి అంశాలపై కూడా విద్యార్థుల ఆలోచనలను అభివృద్ధిని ప్రోత్సహించింది. బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ డా. శ్యామలి చౌధురి మాట్లాడుతూ...బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో మేము టెక్నాలజీని విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఒక కీలక భాగంగా చూస్తాము. రేపటి ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలంటే పుస్తకాలతో పాటు నిజమైన టూల్స్ మరియు ఇన్నొవేషన్లతో అనుభవం అవసరం.

ఇన్నోవేషన్ డే వంటి కార్యక్రమాలు వారిలో నూతన ఆలోచనల్ని, నమ్మకాన్ని, సృజనాత్మకతను పెంపొందిస్తాయి.

ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్ ఆవిష్కర్తలు మరియు మార్పు దారులుగా ఎదిగే యువ మనసులను మేము ఆకర్షిస్తున్నాము.

## కేటీఆర్ కి శ్రీవారి ప్రసాదం అందజేసిన రవీందర్ యాదవ్

### విదేశీ పర్యటన అనంతరం కేటీఆర్ తో సమావేశం

### బలంగా పోరాడుతున్నామని వివరించిన రవీందర్ యాదవ్

### కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్ విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. అదే విధంగా రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారి నుంచి తెచ్చిన ప్రసాదాన్ని కేటీఆర్ కి అందజేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం కేటీఆర్ ను ఆయన నివాసంలో కలిసి అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రవీందర్ యాదవ్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ కార్యకర్తలకు సంబంధించి రవీందర్ యాదవ్ ను అడిగారు. కాంగ్రెస్ సర్కార్ తీరుపై శేరిలింగంపల్లిలో బలంగా పోరాడుతున్నట్లుగా రవీందర్ యాదవ్ కేటీఆర్ కు వివరించారు. స్థానిక సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తూ జనం పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. అంతేకాదు పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్తున్నట్లుగా వివరించారు. రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మరింత ముందుకు దూసుకువెళ్లాలని కేటీఆర్ సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు చేస్తుందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ ను అంతర్జాతయ స్థాయిలో పెంచడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని రవీందర్ యాదవ్ కొనియాడారు.

## హోరాహోరీగా మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్

### అగ్రస్థానంలో శ్రేయ, లాహిరి : ముఖ్య అతిథిగా హాజరైన కె.శిల్పవల్లి ఐపీఎస్



**హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :**

హుస్సేన్ సాగర్ యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ పలు విభాగాల్లో తెలంగాణ, తమిళనాడు క్రీడాకారులు మంగళవారం తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సబ్-జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవగా, తెలంగాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో కొనసాగుతోంది. రవి నాయక్ పల్స్య మూడో స్థానంలో ఉన్నాడు. బిగినర్స్ లైట్ ఫ్లీట్ ఓవరాల్ చాంపియన్ గ్రేసీ పోటీల్లో పాల్గొంటున్న అత్యంత చిన్న వయస్కులైన సెయిలర్స్(బిగినర్స్ లైట్ ఫ్లీట్) కోసం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి కె.శిల్పవల్లి హాజరై చిన్నారులను ఉత్తేజపరిచారు. యాట్ క్లబ్ మాజీ చాంపియన్, ప్రస్తుతం తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న మహబూబీ తుంగర, చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో పాల్గొన్న తెలంగాణ ఏకైక సెయిలర్ ప్రీతి కొంగర పాల్గొన్నారు.

# వి-గార్డ్ తన స్టైలిష్ లక్జిక్యూబ్ వాటర్ హీటర్ సిరీస్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ యింకా ఎలక్ట్రికల్స్లో అగ్రగామి బ్రాండ్ అయిన వి-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తన ప్రీమియం లక్జిక్యూబ్ వాటర్ హీటర్ సిరీస్ను ప్రారంభించడంతో ఒక వైపు లగ్జరీ, మరోవైపు స్మార్ట్ లివింగ్ల స్థాయిని పెంపొందించింది. అత్యాధునిక సాంకేతికతను సొగసైన డిజైన్తో మిళితం చేస్తూ తీర్చి దిద్దబడింది. ఈ సరికొత్త సమూహసేకరణలో మూడు విలక్షణమైన మోడళ్లు లక్జిక్యూబ్, లక్జిక్యూబ్ డి జి తో పాటు లక్జిక్యూబ్ స్మార్ట్ వున్నాయి.నానాటికీ పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా, సాంకేతికతతో కూడిన గృహ పరిష్కారాల కోసం ఆలోచనాత్మక రీతిలో రూపొందించబడిన మెరుగైన బాత్రూమ్ ఇంటీరియర్స్ కోసం వీ-గార్డ్ వాటర్ హీటింగ్లో ఒక కొత్త బెంచ్మార్క్ను ప్రవేశపెట్టింది.లక్జిక్యూబ్ సిరీస్ సరికొత్తగా తీర్చిదిద్దిన సౌందర్య శాస్త్రానుగుణంగా, మంచి అవగాహనా శక్తితో కార్యాచరణను కలగలిపి, ప్రతిరోజూ చేసే స్నానాలకు ఆహ్లాదభరితమైన, ఆకర్షవంతమైన అనుభవంగా మార్చే స్టైలిష్ అప్గ్రేడ్ను అందిస్తున్నది.




సిక్కింలోని వీ-గార్డ్ వారి అత్యాధునిక సౌకర్యాలలో తయారు చేయబడిన ఈ సిరీస్లో అధునాతన థర్మోక్లైన్ టెక్నాలజీ మిళితమై ఉంది - ఇది అధిక సామర్థ్యం గల మిక్సింగ్ మెకానిజం, లోపలికి వచ్చే(ఇన్లెట్) చల్లని నీరు, అప్పటికే అక్కడ వున్న వేడి నీటి పొరను భంగం కలిగించకుండా నిరోధిస్తుంది. వేడి, చల్లటి నీటి మధ్య సరిహద్దులాంటి పదునైన థర్మోక్లైన్ను నిర్వహించడం ద్వారా ఆ వ్యవస్థ మనం ఉపయోగించగల వేడి నీటిని 38%లి వరకు ఎక్కువగా మనకు అందిస్తుంది. ఫలితంగా మెరుగైన శక్తి సామర్థ్యంతో ఎక్కువ కాలం, మనకు సంతృప్తికరమైన స్నానాలు లభిస్తాయి. విలక్షణమైన థర్మోక్లైన్ టెక్నాలజీ నిమిత్తం వీ-గార్డ్ టెంట్ కొరకు దాఖలు చేసింది, ఇది ఉత్పాదక ఆవిష్కరణలలో గణనీయమైన ముందడుగును సూచిస్తుంది. ఈ శ్రేణిలో ముందంజలో ఉన్నది. వినియోగదారులు ఐఓయస్ యింకా ఆండ్రాయిడ్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉన్న వీ-గార్డ్ స్మార్ట్ యాప్ ద్వారా పరికరాన్ని రిమోట్గా నియంత్రిస్తూ, పర్యవేక్షించవచ్చు. ఇది వీ-గార్డ్ మొబైల్ యాప్ ద్వారా సాధారణ వాయిస్ కమాండ్ల ద్వారా హ్యాండ్స్-ఫ్రీమన చేతులకు పనిలేకుండా ఆపరేషన్ను ఉపయోగిస్తూ లక్జిక్యూబ్ స్మార్ట్ సౌలభ్యం, భద్రత యింకా సామర్థ్యం కోసం రూపొందించబడిన అనేక అధునాతన లక్షణాలతో కూడా వస్తుంది. వీటిలో మనకు అనుకూలీకరించదగిన షెడ్యూళ్లను, రియల్-టైమ్ ఎనర్జీ మానిటరింగ్,శక్తిని ఆదా చేయడానికి,ప్రయాణ సమయంలో హాలిడే మోడ్ అలాగే భద్రత కోసం చైల్డ్ లాక్ లు ఉన్నాయి.

దీని లక్జ్‌సెన్స్ స్వీయ-విశ్లేషణ వ్యవస్థ నమ్మకమైన నిర్వాహణను నిర్ధారిస్తుంది, అయితే ఒక సహజసిద్ధమైన డిజిటల్ డిస్ప్లే రియల్-టైమ్ కాలానుగుణ మార్పులను అందిస్తుంది.

## తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గు చర్య

**తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్**



**షాబాద్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బొగస్,ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం,1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం,1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు,ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం,విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలుఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి₹1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్

## ఆర్టీసీ చార్జీలు పెంచాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**




**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం చార్జీలు పెంచాలని నిర్ణయం చేయడం దురదృష్టకరమని వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించాలని మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు సాధారణ ఉద్యోగులు సాఫ్ట్ వేరు ఉద్యోగులు నిత్యం ఆర్టీసీ బస్సులలో వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ పెరిగే ధరలు వారి జీవితాల మీద తీవ్ర ప్రభావం చూపి అవకాశం ఉందని ఆయన ఆవేదన చెందారు.నిత్యవసర వస్తువుల ధరలు ఇతర ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల పరిశ్రమల లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు వస్తున్న జీతాలు సరిపోక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వీరికి ఈ ధరలు గుదిబండగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కార్మికులకు సహాయం చేయకపోయినా పర్వాలేదు కానీ వారి బ్రతుకులను దుర్భరం చేసే చార్జీలు పెంచడం పన్నుల భారం మోపడం బాధాకరమని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే చార్జీలు పెంచే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానానికి వేలాదిగా తరలాలి

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**వేలాది మంది వికలాంగులతో భారీ సన్మాన సభ**

**తొలిసారి హైదరాబాద్ లో జూన్ 19న ఘన సన్మానం**

**మందకృష్ణ వల్లే వికలాంగులకు గుర్తింపు, గౌరవం**

**వికలాంగుల భవనంలో ముఖ్య నాయకుల సమావేశం**



**యాచారం, జూన్ 10 (ప్రజాజ్యోతి):** 2007 ఆగస్టు 28న విహెచ్పిఎస్ స్థాపించి పెన్షన్లతో పాటు అనేక సమస్యలు సాధించి వికలాంగులకు గుర్తింపు తెచ్చి గౌరవంగా బతకడానికి దారి చూపించిన మహనీయుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమ నేపథ్యంలో మండల కేంద్రంలో వికలాంగుల భవనంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జంగయ్య మాట్లాడారు. జనవరి 25న మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించిందని పద్మశ్రీ అవార్డు పొందడంతో ఆయనకు తొలిసారిగా హైదరాబాదులో ఈ నెల 19న ఘనంగా సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. వికలాంగులకు గుర్తింపు, గౌరవం లభించడం మందకృష్ణ పోరాట ఫలితమే అన్నారు. వికలాంగులకు రూ. 45లు ఉన్న పింఛను రూ. 4016లు తీసుకుంటున్నామని ఇది మందకృష్ణ మాదిగ పోరాటానికి నిదర్శనమని విహెచ్పిఎస్ పోరాటంలో సమస్యలపై ఆయన సాధించిన విజయాలు మైలు రాళ్ళుగా నిలుస్తాయన్నారు. ఈ క్రమంలో మందకృష్ణ మాదిగను సన్మానించేందుకు ప్రతి గ్రామం నుంచి వాహనాల్లో వికలాంగులంతా అసంఖ్యాకంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు మూలి మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డిపోను సందర్శించిన సమీకృత ఆర్టీసీ రీజినల్ మేనేజర్.డి.విజయభాస్కర్

**బస్సు డిపో ఆవరణలో ఆర్టీసీ కార్మిక ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటిన.అర్.ఎం.**



కల్హే ర్.10. జూన్ట ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ లోని ఏకైక బస్సు డిపోను సందర్శించిన మెదక్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి విజయభాస్కర్ డిపోను తనిఖీ చేయడం జరిగినది ఆర్ఎం మాట్లాడుతూ మహాలక్ష్మి. టికెట్ పెట్టిన తర్వాత ప్రతి బస్సులు నిండుగా ఉంటున్నాయని. ప్రయాణికులు కూడా ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణించాలని ఆర్టీసీ సంస్థకు తోడుపడి తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగేటట్టు చేసే బాధ్యత కేవలం ప్రయాణికులదని చెప్పడం జరిగింది. ఆర్టీసీ డిపోలో మీటింగ్ ఏర్పాటు. చేసి మీకు ఏదైనా ఏదైనా సమస్య ఉంటే నాకు ముఖాముఖిగా చెప్పవచ్చని ఆర్.ఎం బస్సు డిపోకు చెందిన ఉద్యోగులతో తెలిపారు ఉద్యోగులతో కలిసి డిపో ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది రికార్డ్స్ కూడా తనిఖీ చేయడం జరిగినది. డిపో మేనేజర్ మల్లేష్. మెకానికల్ ఇంజనీర్ దశరథ్ గారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్ డిసి రాములు. డిపో సూపర్వైజర్లు ఏడిసిలు కండక్టర్లు డ్రైవర్లు మరియు గ్యారేజ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన సహపాత్రికేయులు**




**కూకట్ పల్లి, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ధ్వని దినపత్రిక లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు గా విధులు నిర్వహిస్తున్న తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో గల ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సహపాత్రికేయులు దాదే వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్రీధర్ పటేల్ లతో కలసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బీసీ నాయకుడిగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. అనంతరం జన్మదినం సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు.

# రాజేంద్రనగర్‌లో డబుల్ మర్డర్ కేసును చేదించిన పోలీసులు

**ఇద్దరు నిందితులు అరెస్ట్**

**హత్య కేసులో ప్రధాన నిందితుడు మృతుల పాత డ్రైవరే**

**నిందితుల నుండి కత్తి, రెండు సెల్ ఫోన్లు,స్కూటీ, బుర్కా, షూ స్వాధీనం**

**హత్య చేసి మృతుడి విజయపు నుండి 600 నగదు తీసుకెళ్లిన నిందితులు**



**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి జనచైతన్య కాలనీ పేస్ 2 లో గత ఐదు రోజుల క్రితం జరిగిన జంట హత్య కేసును చేదించిన రాజేంద్రనగర్ పోలీసులు.

రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి జైన చైతన్య కాలనీ పేస్ 2 లో అన్నివాసముండే దంపతులు షేక్ అబ్దుల్లా హైమద్ (70), భార్య రఫీ రిజవానా (65) లను గత ఐదు రోజుల క్రితం హత్య చేశారని సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం తో ఆధారాలు సేకరించి సీసీ కెమెరాలు పరిశీలించి కేసు నమోదు చేసి, జంట హత్య చేసిన చాలెంజ్గా తీసుకొని ఎస్ఓటి పోలీసులు, సిసిఎస్ పోలీసులు రాజేంద్రనగర్ పోలీసులు కేసును చేదించడం జరిగింది. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు మృతుడి వద్ద పనిచేసిన పాత డ్రైవర్ మెదక్ జిల్లాకు చెందిన మహ్మద్ షకీల్ సల్మాన్ మరో నిందితుడు మహ్మద్ ముజుబుద్దిన్ ఇద్దరినీ అరెస్టు చేయడం జరిగింది. డ్రైవర్ను గత ఎనిమిది నెల క్రితం తీసివేయడం జరిగింది. మృతుని వద్ద డ్రైవర్గా పనిచేసిన మహమ్మద్ షకీల్ సల్మాన్ ను మృతుడు తరచు కోపగించుకుంటు న్నాడని మనసులో పెట్టుకొని ఎలాగైనా హతమార్చాలని పథకం ప్రకారం జన చైతన్య కాలనీ పేస్ 2 లో నివాసముంటున్న మృతుడి ఇంటికి వద్దకు నిందితుడు బురఖా వేసుకొని మరొకరు తలకు క్యాప్ పెట్టుకుని వాచ్మెన్ వద్దకు వచ్చి నకిలీ ఐడెంటి కార్డుతో మృతుడి ప్లాట్ కు వెళ్లారు. డోర్ తీసిన వెంబడి నిందలు వృత్త దంపతులపై కత్తితో దాడి చేసి హత మార్చారు. హత్య చేసిన అరగంట పాటు అక్కడే ఉండి గమనించారు. అనంతరం మృతుడి జేబులో ఉన్న 600 రూపాయలను కూడా తీసుకొని అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆరు బృందాలతో ప్రత్యేక నిధితులు మహ్మద్ షకీల్ సల్మాన్, మహమ్మద్ ముజీబుద్దిన్ లను సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కత్తి, రెండు సెల్ ఫోన్లు, ఒక స్కూటీ, బుర్కా, షూస్ స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి శ్రీనివాసరావు,

రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాసరావు, సీఐ క్యాస్ట్, ఎస్ఓటి పోలీసులు, సిసిఎస్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి**

**ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.**




**కల్హేర్.10. జూన్ (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల లోని ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని బస్సుడిపో మేనేజర్ కార్యాలయం ముందు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 10 లక్షల కు పైగా పేద,మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారాపట్టణాలకు వెళుతుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు 400 ఉన్న బస్ పాస్ చార్జిని 600 కు పెంచుతూ మూడు నెలల ప్యాకేజీని 1200 నుంచి 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్సు చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్రప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ కూడా పెంచాలని ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి అశోక్, పుప్పాల అబి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మణికొండ కు చెందిన సినీ నటి మధు కృష్ణ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**



రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ కు చెందిన సినీనటి మధు కృష్ణ మంగళవారం మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కి గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ ఇలాంటి పథకాలు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.సినీనటి మధు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి తాను పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారంటే అది కేవలం ఆయన చేస్తున్న ప్రజాసేవే వల్లే సాధ్యమైంది అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ఏ బాధ్యత ఇచ్చిన కష్టపడి పని చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, శైలజ, మైనారిటీ అధ్యక్షుడు హాజీ, సీనియర్ నాయకులు శ్రీరాములు, శ్రవణ్ కుమార్, గంగాధర్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు దూరం

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి , జూన్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. పటాన్‌చెరువు మండలం, రుద్రారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలనురిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.

సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# ఆలయ పునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతిపత్రం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు**



చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి): శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు కోరారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కొమరబండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉందని ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని భీమ్ భరత్ ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీ శాఖ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య మాధవరెడ్డి సత్యనారాయణ రాణి నరహరి చారి గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్ సునీత సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి ,జూన్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : పటాన్చెరు మండలం లోని రుద్రారం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ నంబర్ 2, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యం లబ్దిదారులతో మాట్లాడుతూ బియ్యం తీసుకున్నారా ? ఎలా ఉన్నాయి? ఇంట్లో ఎంతమంది ఉన్నారు? అంటూ లబ్దిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ ఇండ్లను నాణ్యతతో కట్టాలన్నారు.బేస్మెంట్ పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ గిరిజనులకు స్టేట్ కాజ్ విద్యార్థుల నుంచి సేవా కార్యక్రమాలు



హైదరాబాద్, జూన్ 10 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్‌కు చెందిన స్ట్రీట్ కాజ్ విజెఐటి, ఎంవిఎస్ఆర్ విద్యార్థుల బృందం మొలాల గుట్ట, కొలాం గూడ గ్రామాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పురుగు మందుల పిచికారి యంత్రం, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు పోషకాహార కిట్లు, 12 సౌరదీపాలు అందించబడ్డాయి. అదనంగా మొలాల గుట్టలో గిరిజనుల హస్తకళలకు శాశ్వత షెడ్ నిర్మించబడింది. ఈ ప్రాజెక్టులను కారింగుల ప్రణయ్ అన్నయ్య మార్గదర్శకత్వంలో, స్ట్రీట్ కాజ్ విజెఐటి డివిజనల్ ప్రెసిడెంట్ నేహల్, ఎంవిఎస్ఆర్ డివిజనల్ ప్రెసిడెంట్ హేతల్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు. ఆర్డిఓ..డి. అశోక చక్రవర్తి



కల్హే ర్. 10 జూన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర కల్హే ర్ లోని బిబిపేట గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి చట్టం అమలుతీరు మరియు అవగాహన సదస్సును పరిశీలించిన నారాయణఖేడ్. ఆర్డిఓ. ..డి అశోక చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టం ద్వారా రైతులు తమ వారసత్వ భూములకు మరియు అసైన్ భూములకు సాదా బైనామా. పేర్ల మార్పిడి. ఒకరి పేరు ఒకరిపై నమోదు కావడం.సర్వే నంబరు తప్పుగా. వంటి సమస్యలను ఆర్డిఓ. తాసిల్దార్ సమక్షంలోని సరిదిద్దే అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ద్వారా అందిస్తున్న గొప్ప వరం అని తెలిపారు. సదస్సులో కల్హే ర్ తాసిల్దార్. కే. శివ శ్రీనివాస. ఆర్ ఐ మల్లేశం..సిబ్బంది మరియు గ్రామ ప్రజలు రైతులు ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువనేత నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పార్టీలో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాధవ్ రెడ్డి, మాణిక్య రెడ్డి, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ గని, ఊరడి రాంప్రసాద్, బ్యాగరీ సుదర్శన్, ఉపేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సహజీవన సందేశం

### చిలుకూర్ ఆయుష్ కేంద్రంలో వృక్షరోపణ



**మొయినాబాద్ జూన్ 10:(ప్రజా జ్యోతి )** చిలుకూర్ ఆయుష్ డిస్పెన్సరీ ప్రాంగణంలో మంగళవారం ప్రముఖ యోగా శిక్షకురాలు యెలగాని మహేశ్వరి గౌడ్ .ఆధ్వర్యంలో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘసభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెక్రటరీ వెంకటేష్, వైద్యాధికారి డా. సమ్యుక్త రాణి, కరోబార్ రాజేశ్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సముద్ర, సురేఖ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆయుష్ కేంద్రం పరిసరాలను పచ్చదనంతో నింపే ఉద్దేశ్యంతో పలు వృక్షాలను నాటారు.

ఈ సందర్భంగా మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ %-% “యోగం మనిషిని అంతర్గతంగా శుద్ధి చేస్తే, చెట్లు వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. యోగం మనలో ప్రకృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుంది. ఇది కేవలం ఒక వ్యాయామం కాదు జీవనశైలి మార్పుకు దారితీసే సాధన,” అని పేర్కొన్నారు.చిలుకూరు వార్డ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచే ఈ తరహా కార్యక్రమాలు అవసరమన్నారు. డా. సమ్యుక్త రాణి మాట్లాడుతూ, ఆయుష్ విధానాలు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకమైనవని, పచ్చదనం అనేది ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేదిగా పనిచేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమం చివర్లో సమూహ యోగా ప్రదర్శన చేపట్టారు. “స్వస్థ శరీరం స్వచ్ఛ వాతావరణం” అనే అంశంపై ప్రజలకు సందేశమిచ్చారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించేందుకు సంకల్పబద్ధంగా ప్రమాణం చేశారు.

# 2026 ఆర్థిక సంవత్సరంలో సోనాలికా అత్యధికంగా 14,213 ట్రాక్టర్ల అమ్మకాలతో ముందంజ

**శేరిలింగంపల్లి,జూన్ 10 (ప్రజాజ్యోతి):** భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ 2026 ఆర్థిక సంవత్సరంలో తన ప్రయాణాన్ని ముమ్మరం చేసింది, మే నెలలో ఇప్పటివరకు అత్యధికంగా 14,213 ట్రాక్టర్ల అమ్మకాలతో కొత్త మైలురాయిని నమోదు చేసింది. ఈ కొత్త విజయం సోనాలికా యొక్క కస్టమర్-కేంద్రీకృత విధానం రైతులకు అద్భుతమైన ఫలితాలను అందించే ఫలిత-ఆధారిత ఆవిష్కరణల ఫలితం.భారతదేశంలోని ప్రాంతీయ నేల వైవిధ్యం అంతటా గరిష్ట వ్యవసాయ ఉత్పత్తి కోసం అతిపెద్ద ఇంజిన్లు, అధునాతన ప్రసారాలు,ఖచ్చితమైన హైడ్రాలిక్స్ వంటి అనేక లక్షణాలతో కూడిన దాని హెవీ డ్యూటీ ట్రాక్టర్లతో భారతీయ వ్యవసాయ ప్రకృతి దృశ్యంలో పరివర్తనను నడిపించడంలో బ్రాండ్ స్థిరమైన ముందంజలో ఉంది.



రుతుపవనాల ప్రారంభ ప్రారంభం ఇప్పటికే రైతులలో సానుకూలతఆశావాదాన్ని పంపింది. రైతు-కేంద్రీకృత చొరవలు,ప్రపంచ స్థాయి వ్యవసాయ-సాంకేతికతలను స్వీకరించడంతో, సోనాలికా ప్రయోగశాల నుండి భూమికి అంతరాన్ని విజయవంతంగా తగ్గించింది,ట్రాక్టర్లలో దాని ప్రతి ఆవిష్కరణ దేశాన్ని పోషించే వారికి నేరుగా ప్రయోజనం చేకూరుస్తుందని నిర్ధారిస్తుంది. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు కొనుగోలు చేయడానికి సమాన అవకాశాలను అందిస్తూ,బ్రాండ్ రైతుల కోసం తన ఉత్తేజకరమైన సోనాలిక జూన్ డబుల్ జాక్‌పాట్ ఆఫర్‌ను కూడా ప్రారంభించింది,ఇది వారికి 1,975 గ్రాండ్ బహుమతులను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది.తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ..మా ప్రతి ఆవిష్కరణ రైతుల జీవితాల్లో దీర్ఘకాలిక ప్రభావాన్ని సృష్టించడానికి రూపొందించబడింది 2026 ఆర్థిక సంవత్సరంలో మే నెలలో అత్యధికంగా 14,213 ట్రాక్టర్ల అమ్మకాలతో కొత్త పనితీరు శిఖరాన్ని నమోదు చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ప్రతి కొత్త మైలురాయి మా ఆవిష్కరణ పైప్‌లైన్‌ను వేగవంతం చేయడానికి,ప్రపంచవ్యాప్తంగా రైతులకు ఉత్పాదకత శ్రేయస్సును నడిపించే తదుపరి తరం సాంకేతికతలను ముందుకు తీసుకురావడానికి మాకు మరింత శక్తినిస్తుంది. రుతుపవనాల సకాలంలో ప్రారంభం ప్రత్యేక ట్రాక్టర్లకు డిమాండ్‌ను పెంచుతుందని అంచనా వేయబడినందున, పనితీరు,సామర్థ్యం విశ్వసనీయతను స్థిరంగా అందించే మా హెవీ-డ్యూటీ ట్రాక్టర్‌లతో వ్యవసాయ సంఘం యొక్క నమ్మకాన్ని పెంచుకోవడానికి మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య

### గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద, పామేన వార్డులలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. దామరగిద్ద వార్డులో ఎమ్మార్వో ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 19 దరఖాస్తులు రాగా, పామెన వార్డులో నయాబ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 25 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్ల నాటి భూ సమస్యలు భూభారతితో పరిష్కారం అవుతాయన్నారు.భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పామేన మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి, దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేష్ గుప్తా, అంజయ్య అనిల్ గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం

### భూ సమస్యలపై రైతులకు అవగాహన

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్



**మొయినాబాద్ జూన్ 10 (ప్రజా జ్యోతి )** భూభారతితో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారం వార్డులో భూభారతీ చట్టం రెవెన్యూ సదస్సు తహసిల్దార్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై మాట్లాడారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ వినోద్ కుమార్, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**మున్సిపల్ ను శుభ్రంగా ఉంచడంలో పరిశుద్ధ కార్మికుల పాత్ర కీలకం**

**మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి**







**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** నూతనంగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. వన మహోత్సవం సందర్భంగా మున్సిపల్ శాఖ డైరెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపల్ లో పనిచేస్తున్న ప్రజారోగ్య సిబ్బంది సేవలు మరువలేనివని వాటికి వెలకట్టలేమని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే మున్సిపల్ ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం వాతావరణం లో వస్తున్న మార్పులు ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరూ అనారోగ్యాల బారిన పడుతున్నారని ఇలాంటి పరిస్థితిల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ...నూతనంగా ఏర్పడిన మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ ను శుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు.అలాగే 100 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్లను శుభ్రపరచడం, డ్రైనేజీలను క్లీన్ చేయడం, కాలనీలను పరిశుభ్రంగా ఉంచడం మొక్కలు పెంచడం, ఇలా మరెన్నో ప్రణాళికలో భాగమని తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ వచ్చే సంవత్సరం కల్లా అభివృద్ధి చేసుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. శానిటేషన్ ప్రజారోగ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అందులో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తెలిపారు. మున్సిపల్ శాఖ డైరెక్టర్ సమావేశంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మెప్మ సభ్యులకు 3 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును ఎమ్మెల్యే మున్సిపల్ డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ పాల్గున, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బలవంత రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కేసారం రమేష్, లావణ్య శంకర్, మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, నరేందర్ గౌడ్, నరేందర్, మున్సిపల్ డైరెక్టర్ రాఘవేందర్, మెప్మ సభ్యులు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు భరోసా కల్పించాలి

**సిపిఎం మండల కమిటీ సభ్యులు జగన్**

**భూ సమస్యలపై డిప్యూటీ తహసిల్దార్ కు వినతి**

**వినతి అందజేసిన సిపిఎం గ్రామ శాఖ నాయులు**



**యాచారం, జూన్ 10 (ప్రజాజ్యోతి):** రెవెన్యూ సదస్సుల ద్వార ఏళ్ళ తరబడిగా గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించి భూ సమస్యలకు, రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం నాయకులు అన్నారు. మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సాగర్ కు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆ నాయకులు వినతి అందజేశారు. మండల కమిటీ సభ్యులు కావలి జగన్ మాట్లాడారు. గ్రామంలో ఏళ్లుగా భూ సమస్యలు ఎన్నో పరిష్కారానికి నోచుకోకుండా అలాగే ఉన్నాయని దీంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

32, 178, 182, 222 సర్వే సంఖ్యలోని భూ సమస్యల పరిష్కారంతోపాటు గ్రామంలో ఉన్న ప్రతి రైతు భూ సమస్యను పరిష్కరించాలని వినతిలో కోరారు.

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల వల్ల అనేక విధాలుగా రైతులకు నష్టం వాటిల్లుతుందని వాటిలో ప్రధానంగా రైతు సంక్షేమ పథకాలు వర్తించడం లేదని అన్నారు. రైతులు రైతు సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా భూ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. మండల కమిటీ సభ్యులు విప్లవ్, గ్రామ శాఖ కార్యదర్శి పోలీస్ శివ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## బస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**బిజెపి రాష్ట్ర ఎండోమెంట్ సెల్ ధార్మిక పరిషత్ సభ్యుడు కేషపల్లి వెంకట్ రాంరెడ్డి**



**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం బస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిజెపి రాష్ట్ర ఎండోమెంట్ సెల్ ధార్మిక పరిషత్ సభ్యుడు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బస్ చార్జీల పెంపు తో సామాన్య ప్రజలపై విద్యార్థులపై భారం పెరుగుతుందని అన్నారు. బస్ చార్జీల పెంపుతో పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటర్ విద్యార్థులకు 25000, డిగ్రీ విద్యార్థులకు 50,000, పీజీ కంప్లీట్ చేసిన విద్యార్థులకు లక్ష యాభై వేలు విద్యార్థులకు స్కూటీలు అందజేస్తామన్న హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ బస్ చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# అక్రమ నిర్మాణలకు కేర్ ఆఫ్‌గా అజీజ్ నగర్

**అక్రమ బిల్డింగ్ నిర్మాణలకు అడ్డ అజీజ్ నగర్ గడ్డ**

**అధికారులు మారరు? అక్రమార్కులు మారరు**

**మొయినాబాద్ మున్సిపల్ లో అసలేం జరుగుతుంది**

**తూతూ మంత్రంగా అధికారుల పనితీరు**





**మొయినాబాద్: జూన్ 10 (ప్రజా జ్యోతి )**అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా మొయినాబాద్ మున్సిపాలిటీ ప్రతి చోట భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి, చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తుతూ మంత్రముగానే నోటీసులో జారీ చేస్తూ బిల్డింగ్ యజమానుల ద్వారా అందినకాడికి దండుకుంటూ పనులు చేసుకుంటూ అనుమతులు ఇస్తున్నారు, ఈ వ్యవహారంపై అధికారులు మారరు ?అక్రమార్కులు మారరు, అంద చందముగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి,3 ఎకరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు, ఇలాంటి నిర్మాణాల గురించి గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం, ఈ అక్రమ నిర్మాణదారుల దుర్బుద్ధికి మున్సిపాలిటీ పరిధిలోని అధికారులు మౌన ఎలా, ఇంత అక్రమ భారీ నిర్మాణాలు జరిగిన అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడకపోవటం విడ్డూరం, ఎందుకంటే వారు ప్రభుత్వ అధికారులు కాబట్టి ఇకనైనా మారకపోతే సాధరు మున్సిపల్ అధికారులపై అక్రమ నిర్మాణ దారునిపై ఉన్నత అధికారుల వద్దకు తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,